Regd. No. H 18.

ఏడిప్రతి 30 పైసలు

శుక్రవారం 23-3-73

నూతనంగా
ఆధునాతనంగా
రోజ్ ల్యాండ్స్ లాడ్జి
(టి. ఆర్. ఆర్. షెడ్ సమీపంలో)
పట్టణమధ్యంలో, అన్నిటికి అందుబాట్లో- విశాలమైన మొజాయిక్ ఫ్లోరింగ్ పాయింట్స్ కావలసినన్ని వసతులు. ఒక్కసారి ఒక్కచూపాయే!

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 11

రోజూ 3 ఆటలు
నెల్లూరు శ్రీ విజయలక్ష్మిలో
జనరేటర్ కరెంటుతో రోజూ 3 ఆటలు ప్రదర్శింపబడుచున్నది.
23.3.73 నుండి
"తాత మనవడు"
శుక్ర, శని, ఆదివారములలో ఉదయం ఆటలుగలవు.

ఆంధ్రకాంగ్రెస్ నాయకులు

మునిగిందొక చోట; తేలింది మరొక చోట!

అమ్మకు గుడికడతాం, చిన్నతమ్ముడికి పెళ్లిచేద్దాం అని రోజూరాత్రి అనుకొని తెల్లారేక ఎవరితోవనవారు నిద్ర మెత్తుకోవడానికి పోయేవారట ఒకానొక కుటుంబీకులు. ఇవాళటికి అమ్మకు గుడిలేదు; చిన్నతమ్మునికి పెళ్ళికాలేదు. అదే ధంగా జరిగింది కాంగ్రెసు వేర్పాటువాదుల చిత్తూరు సమావేశం. మొదటినుండి ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమం తీరు అలాగనే వుంది. ముగ్గేది

మా హైదరాబాదు విలేఖరి

ఒక రేవులో లేచేది అనుకొని మరొక రేవులో. గమ్యము, గమ్యస్థానము కూడా అనిశ్చయాలుగా సాగిపోతున్నాయి.

తిరుపతినుండి చిత్తూరుకు స్థలం మార్పుకు కారణం సేనానమూహాలనుండి తప్పించుకోవాలనే. అందుకనే చిత్తూరులో ఉదయం చేసిన తీర్మానాలు ఉద్రేకరహితంగా వున్నాయి. కాంగ్రెసుతో తెగతెంపులు చేసుకోవడానికి ఈ దిసరకు గడువు ఇచ్చారు. కాని వీరలు వచ్చి బి వంతపు నన్యాసం ఇప్పించారు బి.వి.కి. ఇప్పుడే, ఇక్కడే ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కొత్తపార్టీ ఆరంభించారు మరి విజయవాడలో ఇదే ప్రశ్నవస్తే అ.వి.వి. సుబ్బారెడ్డిగారే అడిగారు 'డి. ఎమ్. కె ఎన్నాళ్ళకు బలపడిందని' నిజానికి అక్కడ డి. ఎమ్. కె. కి లక్ష్యముయి అన్నాదురై వంటి నాయకుడు వీరికేడీ? గాలివాటగా పోయేవారంతా నాయకులు కాగలరా?

ఏమైతేనేం చిత్తూరు తీర్మానాలు ఎవరిని కదల్చలేదు. కాకినాడకు వచ్చినంతమంది శాసన సభ్యులు గాని, పార్లమెంటు సభ్యులు గాని చిత్తూరు రానేలేదట. అందుకోసం కాకినాడ లెక్కలనే పత్రికలకు చెప్పారు. అసలు శాసనసభ సభ్యత్వాలకే రాజీనామా ఇవ్వాలంటే ఇంకె దను శిగ్గుతారో ఊహించడానికికూడా వీలు లేదు. ఏమైనా 'బి.వి. ద్రోహి' అనే నినాదంతో వచ్చిన యువకులు సాయంత్రం బ్రహ్మరథం పట్టేశారు. ఆవేశానికి, అల్పసంతోషానికి యువకులు పెట్టింది పేరు కదా! అందులో అంధులు! చిత్తూరు సభలో విద్యార్థులను అడ్డ పెట్టుకొని నాటకం ఆడింది ఇద్దరేనంటా వెంగళరెడ్డి అని అంటారు అనయాయుడయిన నిగ్గయ్యను రెచ్చగొట్టింది వారికి బాసటగా నిలబెట్టిందాడు ప్రొద్దున తీర్మానాలకు తారకులయిన వారంతా మధ్యాహ్నం సభకు

—కొరవ 5 వ పేజీలో

ఒక శకం అంతరించింది!

సోమశిల స్వాప్నికుడు అస్తమించాడు!



నెల్లూరుజిల్లాపాటు ఉచ్చకీర్తులలేని కీర్తిగౌరవాలతో వెలుగొందిన ఒకతార రాలిపోయింది. అర్థశతాబ్దంపాటు మాన్య ఎరుగని ఒక రాజకీయశకం అంతరించింది. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు నొప్పి నోయి లేకుండా ప్రశాంతంగా కన్ను మూశారు.

రామచంద్రారెడ్డిగారు చాలకాలంగా డయబెటీసు, రక్తపుపోటుకు గురియై వున్నారు. నియమబద్ధమైన అలవాట్లతో, జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ, విశ్రాంతి జీవితాన్ని గడుపుతూ, చివరి క్షణంవరకు వుత్సాహంగా వుండినారు సోమవారం (19 తేదీ) రాత్రి స్వస్థతగా లేనంటూ పడుకున్నారట. ఒకటి గంటప్పుడు గుండెలో నొప్పి అన్నారట. డాక్టరువచ్చి చికిత్స చేశారు. మాట్లాడుతూనే వుండినారట; కడక ఎత్తుగాపెడితే కూర్చుంటానన్నారట; వరపు దుప్పటి పెట్టడం, ఆయన దానిని ఆనుకోవడం, విగతజీవుడు కావడం ఒక్కసారే ఒక్క క్షణంలో జరిగిపోయాయట. అభివనాన్ని, ఆ కుటుంబాన్ని దేదీప్యం చేసిన ఆ జ్యోతి ఆరిపోయింది; ఇల్లులోని ఆ స్థానం బోసిపోయింది. అప్పుడు సమయం వేకువ 4-15; తెల్లవారితే మంగళవారం.

రామచంద్రారెడ్డిగారి వయస్సు 78. ఐదుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు, తుది శ్వాసవరకు సేవచేసిన ధర్మపత్ని వున్నారు. రాజ్యసభసభ్యుడు శ్రీ పాపిరెడ్డి వీరి కుమారులలో ఒకరు

ఆప్త బంధుమిత్ర వర్గం అంతా చేరుకున్నతర్వాత, మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. కడగొట్టు కుమారుడు, హైదరాబాదు న్యాయవాది శ్రీ శ్రీకృష్ణారెడ్డి శాస్త్రోక్తంగా చితికి నిప్పంటించగా, రామచంద్రారెడ్డిగారి భౌతికకాయం పంచభూతాలలో కలసిపోయింది.

రామచంద్రారెడ్డిగారి మృతదేహాన్ని వేలాదిమంది గౌరవపురస్సరంగా దర్శించారు. జిల్లాలోని వివిధప్రాంతాలనుండే కాదు, ఇతర రాష్ట్రాలనుండి వారి అభిమానులు వచ్చినట్లున్నారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కూడా శ్రద్ధాంజలి ఘటించారు.

* * *

1954 లో శ్రీ రామచంద్రారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భంలో 'జమీన్‌రైతు' అనుబంధంలో ఒక చిన్న వ్యాసం వ్రాస్తూ స్వర్గీయ తూములూరు శివరామయ్య— "రాజకీయమేదైనను వ్యక్తులకు పేరు ప్రతిష్ఠలు తెచ్చునది ఆ వ్యక్తుల సుగుణ సంపత్తియే"— అన్నారు. రామచంద్రా

—కొరవ 5 వ పేజీలో

నేడే ప్రథమ వార్షికోత్సవము

అతిథి మర్యాదలకు పేర్గాంచి, వారి వారి రుచులకు తగినట్లుగా అనేకరకములైన వంటకములతో, కోరినన్ని చపాతీలతో, పూరీలతో (భోజనముతోసహా) యివ్వబడుచున్న నెల్లూరు పట్టణములో ఏకైక ఉత్తమతరగతి భోజన హొటలు.

సరిగా 24.3.73 తేదినాటికి ఒక సంవత్సరందాటి రెండవ సంవత్సరములోకి ప్రవేశించుసందర్భమున యిదే మాశుభాకాంక్షలు.

ఇంత చిన్నవయస్సులోనే మీ అందరి ఆదరాభిమానములు సంపాదించి పురోభివృద్ధిగాంచిన భోజన హొటలు.
మీమ్ముల యథాప్రకారముగా ప్రోత్సహించి పురోభివృద్ధికి తోడ్పడుదురని ప్రథమ వార్షికోత్సవసందర్భమున ప్రార్థించుచున్నాము.

K. PRABHAKAR RAO, B. COM.
Managing Partner.

బ్రాహ్మణ భోజన హోటల్
పూర్ణాలాడ్జి - నెల్లూరు.

జమీన్ రైతు

శ్రీ పరీధావి ఫాల్గుణ బహుళ చవితి శుక్రవారం 23-3-73

దారుణం!

ముంగళవారంనాడు కడపలో జరిగిన పోలిస్ కాల్పులు ఘోరమైనవి, దారుణమైనవి. విని ఖండించడానికి, గర్హించడానికి మాటలు చాలవు.

అనాది కడప నన్నివేళాన్న చదివిన, కాల్పులు కాదుగదా, లాఠీచార్జింటి చర్య కూడా అనవసరమని చెప్పక తప్పదు. కడప మార్గంగా ప్రయాణిస్తుండిన శ్రీ వి. వి. సుబ్బారెడ్డిని వినడానికి ఎస్. బి. ఓ. లు సమావేశం ఏర్పాటు చేశారు. పత్రికావార్తలనబట్టి అది బహిరంగ సభకూడాకాదు; ఎస్. బి. ఓ. హోంలో ఏర్పాటైన సమావేశం. దానికి ఎస్. బి. ఓ. లేకపోతుండ, ఇతరులుకూడా హాజరై వుండవచ్చు. వేసకు వేలమంది హాజరైనట్టుకూడా కనపడదు. కడపలో నిషేధాజ్ఞలున్నాయట; వాటిని దిక్కరించి సమావేశం జరుపుకున్నారట. అది తప్పే అనుకున్నా, అనుమతిలేని సమావేశం జరక్కుండానే, ప్రారంభం కాకుండానే చర్యలు తీసుకొని వుండవలసింది. కాని అటువంటి ప్రయత్నమేమీలేదు. మీటింగు పూర్తికావస్తున్న సమయంలో లాఠీచార్జి, కాల్పులు జరిగాయి. అప్పటైనా పరిస్థితులు అదుపుతప్పి, కాల్పులు అనివార్యమైనవనుకోడానికి, సభలో వున్న దుస్సంఘటన జరిగినట్టుకాని, కడకు గలభా జరిగినట్టుకాని వార్తలేదు. వీటన్నిటి బట్టి, అనాటి కాల్పులు పూర్తిగా అకారణంగా నిర్హేతుకంగా జరపబడినవనే నిస్సందేహం.

అదీకాక, మామూలు పోలిస్‌అవసరమన్నట్లే కనపడదు. సాధారణంగా మామూలు పోలిస్, ఆర్మ్‌డ్ పోలిస్ అధీనంలోనైనా లేకుండా, సి ఆర్ పి. చర్యకు దిగదు. అవిధంగా ఎక్కడా జరగలేదు. మామూలు పోలిస్‌కు అసాధ్యమైపోయి, అనివార్యమనుకున్నప్పుడే సి ఆర్.పి.ని వినియోగపెట్టడం జరుగుతున్నది. కడపలో కేవలం సి. ఆర్. పి. ని వ్యయోగించడమే జరిగింది; మామూలు ఎస్. ఐ. వంటివాడుకూడా అక్కడలేడు. అందువల్ల కడప కాల్పులు- కేవలం అధికార్ల కోపంవల్ల, వ్యక్తిగతేచ్ఛవల్ల, దురుద్దుకతనంవల్ల, పరిణామాలు వూహించలేని కార్యకారహిత వైఖరివల్ల జరిగాయనే నిర్ధారణకి రావడం పొరపాటు కాదు.

కడప కాల్పులు హోంమైన తప్పిదమని వ్యక్తుత్వశీతంగా అభిప్రాయపడింది కాంగ్రెస్ వెంటనే హైకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించడమని నిర్ణయం చేసింది; కాల్పులు జరిపించిన ఆర్.డి.ఓ. ను సస్పెండు చేసింది; మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించింది; సి.ఆర్ పి వాళ్ళు బసదాటి బయటకు రాకుండా నిషేధించింది; సలహాదారు శ్రీ శరీఫ్ తీసుకున్న ఈ చర్యలన్నీ అందరి ప్రశంసలకు పాత్రమైనవి. తమవల్ల తప్పు జరిగినప్పుడు, ప్రభుత్వోద్యోగులు అనాలోచితంగా అవివేకంగా దురుసుగా వ్యవహరించినప్పుడు వాటిని వొప్పుకోవడంలోనే గొప్పతనముంది అటువంటి వైఖరివల్ల ప్రజల వ్యతిరేకత బద్దలైపోయి స్థానికాధికార్లకే పరిమిత మవుతుంది. శిక్షించే ప్రభుత్వమంటే ప్రజల కోపాగ్నికి గురికావలసి వుంటుంది. ఈ విషయంలో శ్రీ శరీఫ్ ప్రభుత్వ ప్రతిష్ఠకాపాడడానికి చెప్పాలి. న్యాయవిచారణ జరగబోతున్నది కనుక, కాల్పులకు దారితీసిన పరిస్థితులు, ఈ దురంతానికి కారణము, కారకులు అన్నీ వెల్లడికాగలవు.

వేర్పాటు వుద్యమ సందర్భంలో కాల్పులు జరగని జిల్లాలు రెండే రెండు – కడప, చిత్తూరు. అందులో కడపకూడా జమవడిపోయింది. కడపలోపరిస్థితులు వుద్రిక్తంగానేవుంటూవచ్చినాయి ఇక్కడ ఎస్.బి.ఓ లు అందోళనపడే ప్రమాదమేమీలేదన్నట్లు వార్తలనబట్టి విశదమవుతుంది. నాటుబాంబులుండినాయనే అనుమానంతో ఎస్. బి. ఓ. హోం స్వాధీనం చేసుకోవలసింది రాష్ట్రంలో ఇక్కడొక్కటే కదా. మాజీమంత్రి శ్రీ ఆర్. రామగోపాలరెడ్డి ఇంటిమీద బాంబుల ప్రయోగం జరిగింది; ఒక పత్రికాధిపతియిల్లు దగ్ధంచావించబడింది ఈ ఉద్యమంలోని ఇతర కార్యక్రమాలన్నీ యధావిధిగానే జరిగాయి ఇన్ని జరిగినా పరిస్థితులు కాల్పులవరకు దివమించ వీయకుండా, దారుణంగానే నిర్వహిస్తూ వచ్చిన జిల్లా అధికారులు, మొన్న ఒకే సారి హోరెత్తిపోవడం విచారకరం. ఎంతనా, రాష్ట్రం ప్రశాంత పరిస్థితులకు వస్తున్న దివరి క్షణంలో ఇది జరగడం మరీ విచారకరం. ఇటువంటి దారుణ సంఘటనలు, కడపరాదుల మరణ హోమం మరెక్కడా జరగకుండా జాగ్రత్తపడడం అవసరం. కడప కాల్పుల్లో మరణించినవారి ఆత్మలకు శాంతికలుగుగాక!

సమైక్యతాసభలు : చెడుఫలితాలు

వేర్పాటు వుద్యమంలో కలసిపోలసిపోయిన ఈ సమయంలో సమైక్యతావాదులు విజృంభించారు. నాలుగుమాసాలుగా లేని ధైర్యసాహసాలు వీరిలో ఒక్కసారిగా ఇప్పుడే ప్రవేశించాయి. ఈ సభలు జరగవలసిన అవసరమున్నపుడు జరగలేదు; చెడుఫలితాలకు దారితీసేటప్పుడు మాత్రం మమ్మరంగానే జరుగుతున్నాయి!

సమైక్యతా ప్రవాహాన్ని ఉమ్మివేయడం, సమైక్యతావాదులను దుయ్యబట్టడం మా వుద్దేశ్యంకాదు. కాని రాష్ట్రసమైక్యతలోని లాభాలు, శ్రేయాలు ప్రజల దృష్టికితెచ్చి వారికి నచ్చచెప్పవలసిన సమయంలో ఒక్కరూ మాట్లాడలేదు; ఒక్క సభా జరపలేదు; కనీసం ఒక కరపత్రం కూడా వేయలేదు. సమైక్యతావాది అనేవాడు నోరెత్తడానికి, కనీసం తనఇంట్లో కానుండడానికి వీలులేని భయంకర వాతావరణం ఆంధ్రప్రాంతంలో నెలకొని వుండినమాట వాస్తవం. సమైక్యతా కాంక్షనన్నట్లు హైదరాబాదుదాటి స్వస్థానాలకు వచ్చే వీలులేకుండా వుండినది నిజం. సమైక్యతనగూర్చి నోరు మెదపకున్నా వేర్పాటు వుద్యమాన్ని బలపరచని వారి ప్రతుకులు దుర్భరంగా వుండినది కూడా యథార్థమే. కాని వుద్యమం తీరుతెన్నుల్ని పొందకముందు సమైక్యతనగూర్చి చెప్పే అవకాశముండినది. సభలు పెట్టుకునే అవకాశముండినది. ఉత్సవాలు జరుపుకునే అవకాశముండినది. అప్పుడు సమైక్యతావాదులనేవాళ్లు, ముఖ్యంగా కాంగ్రెస్ వాళ్లు నోరెత్తలేదు. అసలు అటువంటి సత్సంకల్పం వారిలో రాలేదు

మాజీముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావునే తీసుకోండి. సమస్యపై సుప్రీంకోర్టు తీర్పువచ్చినపుడు దాన్ని సమర్థిస్తున్నట్లుగా అభిప్రాయం వెలిబుచ్చి ఆంధ్రప్రాంతీయులలో కొంపోద్రేకాలు కల్గించడంతప్ప; ఆ విషయంలో రాష్ట్రం దహనమైపోకుండా ఢిల్లీ హైదరాబాదులమధ్య ఆకాశంలో ఎగసిపోయడం తప్ప, ముల్కీ మందిదికాదు అనేమాట లోకంకోసమైనా అనలేదు. 1969 తెలంగాణా వుద్యమంలో, తెలంగాణా ప్రజలపై విరుచుకపడిన అపోహలు వైదొలగించుటకు, రాష్ట్ర సమైక్యతను ప్రోత్సహించుటకు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం చేసిన ప్రకటనలు, వెలువరించిన కరపత్రాలు అసంఖ్యాకం. కాని నరసింహారావుగారి ప్రభుత్వం నాలుగుగోడలమధ్య కూర్చొని చేయదగిన తుదిసిసకర్తవ్యాన్ని కూడా నిర్వర్తించలేక పోయింది. అటువంటి శ్రీ నరసింహారావు మొన్న సూర్యాపేట సభలో- ముల్కీరూల్స్ 68 పిళ్ళ క్రితం సంస్థానాధిపతి వ్యవహార వ్యయోహాలను పరిరక్షించేందుకుకాక, తమ అధికారాన్ని నిలువరించుకోందుకు విర్పాటు చేసుకున్నారా... సంస్థానాధిపతులు తమక్రిందవున్న కాపేర్లకు ఉద్యోగాల, తదితర అవకాశాలు కల్పించే పాత శాసనాలన్నీ రాజ్యాంగం అమలులోకి రాగానే స్వతంత్ర భారతదేశంలో రద్దయిపోయాయి... పార్లమెంటు రద్దుచేయలేదుగనుక ఈ రూల్స్ (ముల్కీరూల్స్) కొనసాగాయి. ఇవి శాశ్వతంగా కొనసాగేవీలులేదు;కొనసాగవ...అన్నాడు శ్రీ పి. వి ఈ మాటలు అనాడే ఎందుకు చెప్పకూడదు? కనీసం ఆంధ్రులకు పూరించుకునైనా ఒక్క మాట అనలేదు ఈ మహానుభావుడు! ఈనాడు వీటిని చెప్పి వీమ్రివయోజనం? ఒక్క పి. వి. యే కాదు; ప్రతిఒక్క సమైక్యతావాదీ అంతే. అందుకనే ఆంధ్రప్రాంతం నాలుగుమాసాలపాటు 'వాక్యూమ్ పీరియడ్' అయిపోయింది. మొన్న 99 మంది ఆంధ్రప్రాంతీయులు 'ద్రోహులు'అంటున్నారని 'క్రైమ్' పత్రిక వెలిబుచ్చిందంటే, రెండవ అభిప్రాయం వినబడలేదుకబట్టే' ఇప్పుడు వేర్పాటు వుద్యమం కొంత వ్యతిరేకించింది. ఉద్రేకాలు, ఆవేశాలు చల్లబడుతున్నాయి ఈవిధంగానే కొంతకాలం కొనసాగితే, రాష్ట్ర మామూలు పరిస్థితులను చేరుకుంటుంది. అప్పుడు కాని ఏమిచెప్పినా ప్రజలు అర్థంచేసుకునే, ఆలోచించే వ్యవస్థితులలోవుండరు. ఇప్పుడు సమైక్యతాసభలవల్ల ఘర్షణలు ప్రారంభమవుతున్నాయి; ఉద్రేకాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిలోగూడా విదురుమూచేవారున్నారు. విధంగానైనా ప్రజలలో ఆవేశకావేషాలు పెరిగాలని అవకాశాలకోసం కాచుక కూర్చున్నవారున్నారు. సమైక్యతాసభలు అటువంటివారి వుపయోగపడుతున్నాయేమోనని మా అభిప్రాయం. ఆ దృష్టినుండే సమైక్యతాసభలను మేము చూస్తున్నాము. అది సత్ఫలితాలకంటే దుష్ఫలితాలకే దారితీయగలవేమోనని సందేహిస్తున్నాము. ప్రస్తుతం సమైక్యతా ప్రబోధంకంటే, అటువంటి వరిణామానికి అవకాశం కల్పించకు పడమే శ్రేయస్కరమని.

ఇప్పుకు కావలసింది సమైక్యతాసభలుకాదు స్తంభించిపోయిన ప్రభుత్వయంత్రాంగాన్ని కదిలించడం; అంతే సుహృద్భావంతో ఎస్. బి. ఓ.ల సమ్మె విరమింపజేయడం ముఖ్యం. అట్లాగే వేలాది యువకుల జీవితాల్లో విలువైన ఒక సంవత్సరం వృథాకాకుండా, విద్యార్థులకు భవిష్యత్తులాడైనా ఒడులకు వంపి విద్యాసంవత్సరాన్ని కాపాడడంకూడా ముఖ్యం. వేర్పాటువాదులు, సమైక్యవాదులు సహృద్భావంతో కేయగలసిన అంశాలివి; వీటికి మహోపకారంచేసే అంశాలివి

జనవాణి

కరెంటు కటకట –

డెల్టాలకన్నా మెట్టప్రాంతాలకు ఎక్కువయివ్వడం ధర్మం!

కరెంటువంపిణీ (మూర్చి 9 'జమీన్ రైతు')విషయంలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విప్పాంకాల్లో ఎన్నిగంటలసేపు సప్లయి వుంటున్నదన్న సంగతి పత్రికలద్వారా తెల్సుకోకపోవడం వ్యవసాయదారులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం కాక మరేమిటి? వ్యవసాయానికి ప్రాధాన్యతయిస్తామని కేంద్రప్రభుత్వంచెప్పకపోయినా ప్రతిరాష్ట్రంలోనూ వ్యవసాయరంగానికి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చేసిన ప్రకటనలు అంతర్యమేమిటో ఇప్పుడు అర్థమవుతోంది. ఇతర విధానమంతా వలుకబడినాసరే వర్షాలకు, అందులో చేయలేని ప్రాంతాలకే ప్రాధాన్యతయిస్తామని ఇందిరాగాంధీ చెప్పడం ఇదేనా? ఇతర రంగాలకు ఇస్తున్నట్లు వ్యవసాయరంగానికి ప్రాముఖ్యత ఇవ్వనట్లు చేసిన ప్రకటనలు అంతర్యమేమిటో ఇప్పుడు అర్థమవుతోంది.

జై ఆంధ్ర పార్టీ

—ఒక స్వాప్నికుడి భావాలు

జై ఆంధ్రపార్టీ!

జై ఆంధ్ర ఉద్యమం నాయకుల వశమై దారి తప్పింగనక ఇక ఒక కొత్తపార్టీ పేట ఉద్యమాన్ని గెల్చింది. అంతట రాష్ట్రాన్ని పాలించే పార్టీ నాకు దానిని నిర్మించుకోవాలని సంకల్పం కలిగింది!

ఏది ఏమైనప్పటికీ ఈ కొత్తపార్టీ విప్లవాత్మకంగా ఉండాలి. పాతపార్టీల నడవడికంటె భిన్నంగా వుండవలెను.

పార్టీ కార్యక్రమాలు, పార్టీ నడిపించే ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజా సామాన్యానికి ఉపకరించేవిగా వుండవలెను.

చుండి జగన్నాథం

ప్రజల సామాన్య జీవితానికి ప్రజా ప్రతినిధుల-మంత్రుల నడవడికి సామ్యాలకు విపరీతమైన భేదం వుండరాదు. అన్నివిధాలా వారు ప్రజలకు చేరువగా వుండవలెను.

జై ఆంధ్ర ప్రభుత్వంలో మంత్రులు, శాసనసభ్యులు మామూలు తరగతిలోనే ప్రయాణం చేస్తారు. పగలు అసెంబ్లీ, రాత్రి పడక వారికి రిజర్వుడుగా వుంటవి. శాసనసభ్యునికి నివాసానికి ఇవ్వదలచిన క్వార్టర్లు ఇల్లు వుంటుంది మరి అటువంటి ఇండ్లు కేటాయిస్తారు.

గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లు లంచంపట్టరు. అథవా ఎవరైనా పట్టితే, వారిని పట్టిస్తారు. 'ఋణమునకు వెదె వెట్టి పరమేశ్వరు బంధిపైన బారడు సుమతీ' అనే పద్యాన్ని ఆ శతకంలోనుండి తీసివేయిస్తారు. 'పైసంపాదన' అనే మాట అపరాధంగానూ, తిట్టుగానూ ఇక మీద

చెలామణి అవుతుంది. పరిశుభ్రతకు పరిశుభ్రమైన పరిపాలనకు జైఆంధ్ర ప్రభుత్వం పెట్టింది పేరు.

భావిస్తారు.

అధికార్లు, అనధికార్లు కులనిర్మూలనానికి పాటుపడతారు. తమబిడ్డలలో కనీసం ఒక్కరికైనా వరకట్నం లేని పెండ్లి చేస్తారు. అట్టి పెండ్లిండ్లకు గొప్ప ఆదరం లభిస్తుంది పద్మభూషణ్ వగైరా బిరుదులు అట్టివారికే లభిస్తవి.

బడిపిల్లలు, కళాశాలలలోని చదువరులు కాపీలుకొట్టరు. పరీక్షనాడు, కావలెనంటే, ఒక గంట ముందుగా కావలసిన పుస్తకాలను రెఫర్ చేసుకోవడానికి, సందేహాలేమైనావుంటే టీచర్లద్వారా తీర్చుకోడానికి అవకాశం వుంటుంది ప్రశ్నపత్రాలు ముందుగా ఎవరైనా తెచ్చిస్తే, వాటిని చూడనైనా చూడరు. చూస్తే చించేస్తారు.

పరీక్షకు ముందు చదువరులు అరుకుంటారు. కిల్ వేసుకుంటూనవచ్చి, హాయిగా పరీక్షలు వ్రాసిపోతారు. కోర్సు ఆరంభమైనది లగాయతు నిత్యం విద్యార్థులు, విద్యార్థినులు చదువుతారు. జ్ఞానార్జనకై చదువుతారు. పరీక్షకోసం చదవరు. పరీక్షల చే భయపడరు.

ఉపాధ్యాయులు ప్రయివేట్ ట్యూషన్లు చెప్పరు. వారికి సాధారణంగా దొరికే ఆదాయం ఆకర్షణీయంగా వుంటుంది.

వైద్యులు సేవచేస్తారుగాని, రోగులను పీడిపించి వందరూపాయల ఫీజులు గుంజరు.

-వగైరా పనులు జరుగుతవి.

వ్యాపారులు నీతిగా వర్తకం చేస్తారు. మిల్లర్లు దొంగరవాణా చేయించరు.

ఆంధ్రోద్యమంలో దొంగ రవాణాలు పట్టుకున్నప్పటికీ మిల్లర్లు సంతోషించారే గాని విలపించలేదట. అంతటి వారే స్వయంగా పట్టించుకుని అట్టి రవాణాను అపుచేయించారట. ఉద్యమానికి వారి సహాయం, వర్తకుల సహాయంవలెనే కేవలం నిస్వార్థంగా వుంటున్నదని వింటున్నాము. ఇది నిజమైతే గర్వకారణం.

ఈ పరంపర జై ఆంధ్ర పాలించే రాష్ట్రంలోకి రావలెను, వచ్చి స్థిరం కావలెను.

ఆంధ్రోద్యమంలో పాల్గొన్న మహిళలు స్వాములు – వ్యాపారుల కుటుంబాలవారటగదా అని ఒక వెనకబడ్డ తరగతియువకుడు ఒకమిత్రుడు ప్రశ్నిస్తే వచ్చిన జవాబేమిటంటే: 'అది నిజంకాదు. అన్నికాల గోపాలం వెనకబడినవారందరం ఉద్యమంలో సంతోషంగా పాల్గొంటున్నాము. వర్తకులు, మిల్లర్లు, వంపన్నులు స్వార్థంకోసం సాయంచేయడంలేదు ప్రజాపెల్లువలో వారు కలిసివస్తున్నారంటే నిజమవుతుంది'

ఇది నిజమైతే మరొక గర్వకారణం.

ఈ ఉద్యమం కాంగ్రెస్ నాయకులకు గాక జైఆంధ్రపార్టీవారికి దక్కితే మంచిదే-ప్రధానమంత్రి అందుకే సాయపడుతున్నదేమో! కాని ఈ జైఆంధ్రపార్టీ మరొక పాతబాటపట్టిన పార్టీ వంటిదికారాదు.

జైఆంధ్ర పాలించేరాష్ట్రం ఇందిరా గాంధీ నినాదాలు అమలుపరచి, నిజమైన రాడికల్ రాష్ట్రంగా సిద్ధంకావలెను.

ఇదంతా జరిగేనా?

జరగవలెనని నా కోర్కె.

మాటకచేరి

★ గోపి ★

◆ 'టైమ్'లో జై ఆంధ్ర!

◆◆ 'టైమ్స్ ఆఫ్ ఇండియా'లో జ. జై.!

'దేవుడిచ్చిన నాయకుడు' చరిత్రలో కనీవినీ ఎరగని వహావిప్లవం రావడానికి నిర్ణయించిన సుముహూర్తాన- విప్లవం మాట దేవుడెరుగ్గాని- ఆంధ్ర దేశానికి ప్రపంచ పత్రికారంగంలో ఒక గొప్ప తనం లభించింది. ఫిబ్రవరి 5 తేది మన జై ఆంధ్ర ఉద్యమం ప్రపంచ ప్రజల దృష్టిలో పడింది- 'టైమ్' పత్రికద్వారా! ఆ వారం 'టైమ్' 'జై ఆంధ్ర' అనే శీర్షిక క్రింద 'ఆంధ్రప్రదేశ్ విభజన' అనే మకుటం కల్గిన మ్యాప్‌తో, దాదాపు 45 మంది విజయవాడ మహిళలు 'జై ఆంధ్ర, ఆంధ్ర ప్రజాసంఘం, విజయవాడ' అనే బ్యానర్ చేతపట్టుకొని ఊరేగింపుచేస్తున్న దృశ్యం యిలాగా ఫోటోతో మన ఆంధ్రోద్యమాన్ని గురించి నాలుగుముక్కలు రాసింది. లక్షా 80 వేల ప్రతులు అమ్ముడుపోతున్న 'టైమ్' ఆసియా ఎడిషన్లో ఆంధ్ర దేశానికి సంబంధించిన వార్తాంశం ప్రత్యేకశీర్షికతో ప్రముఖంగా పడడం యిటీవలికాలంలో జరగలేదనుకొంటాను.

అందులో రాసిన విషయాలను గమనిద్దాం-"కోస్తాజిల్లాలకువెళ్ళే అన్ని వాహనాలూ షేర్‌మహమ్మద్‌పేట అనే సరిహద్దుగ్రామంవద్ద ఆగిపోతున్నాయి. అక్కడ వసువుపచ్చరంగులబెంచా రోడ్డుకు అడ్డంగా పాతబడివుంది. ప్రత్యేకాంధ్రను కోరే పార్టీలుధరించిన యువకులు ప్రయాణీకులను ఆపి 'ఆంధ్రకు రెండురూపాయలివ్వు' అడుగుతున్నారు. ఇస్తే వాహనం కదలుతుంది, లేకపోతే లేదు. స్వాతంత్ర్యానంతరం ఇండియాను పట్టిపీడిస్తున్న ప్రాంతీయోద్యమాలకు ఇదొక ప్రతీక. తెలంగాణానుండి విడిపోయి 'ఆంధ్రదేశం' అనే ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడాలని 12 జిల్లాల్లో కలిగిన ఆందోళన ప్రతోద్యమంగా రూపొంది 99 శాతం ప్రజల మద్దతును కలిగివుంది" అంటుంది 'టైమ్'. 99 శాతం అన్నది చర్చనీయాంశమే!

నమ్మినుగురించిరాస్తూ స్కూళ్ళు కాలేజీలు మూతబడ్డాయి; ఆస్పత్రులు నామమాత్రంగా నడుస్తున్నాయి; కోర్టు పని జరపడానికి జడ్జీలు తిరస్కరించారు అని రాసింది. నిజానికి సమ్మెలో పాల్గొనని న్యాయస్థానాధికారులు మాత్రమే! లాయర్లు ఎస్జీఓలు సమ్మెలో వుండటంవల్ల జడ్జీలు, మేజిస్ట్రేట్లుకూడా సమ్మెచేస్తున్నారని అనుకొన్నట్టుంది. అసలు లాయర్లు చేస్తున్నదాన్ని సమ్మెఅనుకోవడమే అత్యాశ. ఎన్జీఓలు సమ్మెలో వున్నారుగనక, ఆ సమ్మె కొనసాగినంతకాలం కోర్టుల్లో పూచికపుల్లయినా కదలడానికి వీలులేదుగనుక, బలవంతబ్రహ్మచర్యంగా

—తరువాత 8 వ పేజీలో

విష వలయం—

ఈరాన్-ఈరాక్-అమెరికా-రష్యా-ఇండియా-పాకిస్థాన్

ఈరాన్-ఈరాక్ అమెరికా-రష్యా-ఇండియా- పాకిస్తాన్- ఇదీ విషవలయం.

ఈరాక్ సోవియట్ రాజ్యానికి సన్నిహితమైనది గనక అమెరికా ఈరాన్ సీమకు మరింత దగ్గరగా జరిగింది. పర్షియన్ జలసంధిలో ఒక తిరుగుబాటును అణచడానికి ఈరాన్ సీమకు ఆయుధావసరం; పైగా ఈరాక్ సోవియట్ సంపర్కం వలన సంప్రాప్తించేశక్తికి అడ్డుకట్టవేయడానికై ఈరాన్ సీమకు ఆయుధాలవసరం; ఈ రెండు అవసరాలను తీర్చడానికి అమెరికా సిద్ధపడింది- ఒక షరతుమీద- అని అనిపిస్తున్నది. ఏమిటిదా షరతు? ఏమీలేదు, స్వల్పమైనకోర్కె! అమెరికన్లిచ్చే ఆయుధాలను కొన్నిటిని పడి-చప్పుడు లేకుండా పాకిస్తాన్ సీమకు ఈరాన్ అందచేయడం

పాక్‌స్థితి, ఈరాన్‌స్థితి కొన్నివిధాల వేరైనప్పటికీ, ఒకరకమైన మైత్రి రెంటికీ కుదిరింది. ఈరాన్ ద్వారా అమెరికా ఆయుధాలందుకోవడం సహజమైనది. ఇప్పుడూ అదే జరుగుతున్నదని సంశయం కలిగింది.

ఈ సంగతి తెలియగానే అమెరికా స్వయంగానే పాకిసీమకు ఆయుధాల సప్లయిని అందజేయడానికి ఆరంభించింది. ఇదితెలిసి మనప్రభుత్వం బిగ్గరగా కేకవేసింది: "ఇదేమన్యాయం?"


ఏమీలేదండీ, పాత అర్డర్లు కొన్నిటిని అమలుచేస్తున్నాం- అవికూడా మారణాయుధాలు కావు- అని మనకు సమాధానం లభించింది.

ఆ సమాధానం మనదేశంలో ఎవరికీ తృప్తి కలిగించలేదు.

ఈ పరిస్థితులందేలావుగా, అటువంటి తృప్తి కలగకపోతే, మన సోవియట్ రాజ్యాభిముఖవైఖరి మరింతగా పెరుగుతుంది. ఆ పరిస్థితులలో, ఆ మైత్రిని స్థిరపరచుకుంటూ రాజ్యాన్ని ప్రజాస్వామిక పంథాలో ప్రజల అవసరాలను- ప్రజలపైన తలకిందుచేసేవారి అవసరాలనుగాదు- తీర్చేటట్లు నడపగలశక్తి మనకు సంక్రమించవలెను. అందుకై దేశాన్ని పరిపాలించే పార్టీలో కురుక్షేత్ర సంగ్రామం జరగవలెను. ఇందులో ఆపార్టీ వెలుపలవున్న వామపక్షాలవారు శ్రద్ధ వహించవలెను.

పరిపాలించే పార్టీనడకలో, నాయకత్వంలో ఎటువంటిమార్పు రావలెనంటే దేశంలోని వామపక్షాలన్నీ నిర్మాణాత్మకంగా దానికి సాయపడేటందుకు ముందుకు వచ్చేటట్లుండవలెను. మిగిలిన ప్రతిపక్షాల హెచ్చరికలు సైతం ఈ సహకారమిటుదికి తోడ్పడ మానేవుంటవి.

కాగ, ఏ పొరపాటునగానీ పదవివారి దుర్వినియోగంచేత, అధికార కాంత్రికయాంత్రిక శక్తులచేత అణచే ప్రయత్నం జేసినారా, ముప్పతిప్పలు పడక జాగ్రత్తగా మనం మసలుకోవలసిన సమయం వచ్చింది



పబ్లిక్
ప్రావిడెంట్ ఫండ్ ద్వారా
ఇంకా ఎక్కువ
సదుపాయాలు కలిగిస్తుంది

- మైనర్లతో సహా ప్రతి ఒక్కరికీ ఈ సదుపాయం ఉంటుంది.
- స్వయంగా ఉపాధి కల్పించుకునేవారికోసం ప్రత్యేకం రూపొందించినది.

ఆదిన్నవంతమయిన
సాంఘిక భద్రతా పథకము

- ఎంత మొత్తాన్ని పన్ను విధించే ఆదాయంనుండి మినహాయిస్తారు. లభించే వడ్డీమీద పన్ను ఉండదు. ఇందులోని మొత్తంపు సంపద పన్ను నుండి మినహాయింపు ఇస్తారు.
- ఒక సంవత్సరంలో చేసే డిపాజిట్ గరిష్ఠ పరిమితిని రు 20,000కు పెంచారు. డిపాజిట్ చేసిన మొత్తము 100 రు.లుగా కొనసాగు తుంది. ఇంతాను మీరు నెంలో ఒకసారే డిపాజిట్ చేయాలనిలేదు.
- మైనరు తరపున తల్లిగాని, తండ్రిగాని అక్కౌంటు ప్రారంభించవచ్చు.
- అక్కౌంటులో పాక్షికంగా విత్‌డ్రాయల్ చేసే సదుపాయాన్ని మరింత ఉదారం చేశారు. అక్కౌంటు ప్రారంభించిన ఆరవ సంవత్సరం నుండి అక్కౌంటు ముగించేవరకు మూడు పార్టు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతిస్తారు.
- మొదటి లాయి చేస్తరలో యిదొప్పి అనుమతిస్తారు. అంటే అక్కౌంట్ నుంచి విత్‌డ్రాయల్స్ చేసుకునేందుకు అర్హతగలిగేవరకు మీరు యుటంగా మొత్తాన్ని పొందవచ్చు. ఈ ఋణంమీద వడ్డీరేటును బాగా తగ్గించారు. అంటే 1% వడ్డీ మాత్రం వసూలు చేస్తారు.
- వడ్డీ రేటును ఎప్పటికప్పుడు సమీక్షించి, మీ అదివరకటి డిపాజిట్లమీదకూడా ఎక్కువ వడ్డీ ఇచ్చే అవకాశం ఉంది.
- మీరు చేసిన డిపాజిట్లను జప్తుచేయనికి వీల్లేదు.

వివరాలకు సంప్రదించండి:
ప్రాంతీయ డైరెక్టరు,
జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ
లేదా మీకు అతి దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ...

davp 72/263

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

85 మందిలో ఒక్కరు వెనుకంజవేసినా తక్కినవారు రాజీనామాచేయరట!

—నెల్లూరులో నిర్ణయం

కాంగ్రెస్‌వాదుల చిత్తూరు సభ కాకినాడకు పోటీ అయింది. బి. వి. టోటి నాయకులు అనుకున్నదొకటి, చివరకు అయిందొకటి. ప్లాట్‌ఫారంమీద ఉద్రేకంగా ఉపన్యాసాలు దంచడానికి పీసీసీ నాయకులుకాని, నిర్ణయాలు వీరిచేతిలో లేవని ముచ్చటగా మూడవసారికూడా తేలిపోయింది!

ఆ గొడవ పోనీండి; చిత్తూరుసభ నిర్ణయానుసారం కాంగ్రెస్ శాసనసభ్యులంతా రాజీనామా లిచ్చి, కొత్తపార్టీలో చేరుతారా? దీనికి సమాధానం నెల్లూరులోనే లభిస్తున్నది. అసలు చిత్తూరుసభకు హాజరయిన కాంగ్రెస్ శాసనసభ్యుల సంఖ్య 82 అని చెప్పుకుంటోగా అబద్ధాలేకాని, వాస్తవంగా అంతమంది హాజరుకాలేదట. కాంగ్రెస్ సభ్యులకంటే ఇంది పెండెంటు సభ్యులే ఎక్కువమంది వచ్చివుంటారేమో నని సమావేశానికి పోయివచ్చిన వాళ్ళ రన్నారు. పాలకక్ష రాజీనామాలకైతే కాంగ్రెస్ వాళ్ళందరూ సిద్ధమేకాని, నిజంగా యివ్వవలసివస్తే ఎందరు కనబడతారు! చిత్తూరు సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్‌వారికికూడా కొత్తపార్టీ వ్యవహారం యిష్టంలేదట. అమాటంటే వీపులు విమానంమోత మ్రోగుతాయని అందరూ మౌనం దాల్చారట. వేర్పాటు ఉద్యమ నాయకులైన మాజీమంత్రులు శ్రీ బసిరెడ్డి ప్రభృతులు కూడా మౌనప్రేక్షకులుగా వుండిపోయారుకాని, నోరు మెదపలేదట. కొందరైతే మధ్యాహ్నం సమావేశానికి పోకుండా, పరారైవచ్చేశారట. ఇదీ చిత్తూరు సభ!

ఇక కాంగ్రెస్‌వాళ్ళ రాజీనామాలు, కొత్తపార్టీ నిర్మాణం సంగతికొస్తే— కొత్తపార్టీ నిర్మాణమైతే కావచ్చుకాని, అందులో కాంగ్రెస్ శాసనసభ్యులు ఎక్కువమంది చేరుతారనే సూచనలు బొత్తిగా కనపడడంలేదు. మాజీమంత్రులు మగ్గుంట బసిరెడ్డి, సుబ్బరాయుడు, మూర్తిరాజు గారలు— కాంగ్రెస్‌ను వదలిపెట్టడానికి విముఖులు; వేర్పాటంటూ నానా హంగామాచేసిన పార్లమెంటు సభ్యుడు శ్రీ కామ్మారెడ్డి సూర్యనారాయణ పార్టీతో తెగతెంపులకు అసలు వ్యతిరేకి అని 'హిందూ' పత్రిక ఢిల్లీ విలేఖరి వ్రాస్తున్నాడు. వీరేనాడు, కాంగ్రెస్ వారందరి ధోరణీ ఈ విధంగానే వుంది. మొరార్జీ, చరణ్‌సింగ్ వంటి హేమాహేమీలు ఎదను లేకుండా పోయినప్పుడు; పార్టీని వదలిపెడితే మనవంటి సామాన్యుల స్థితి ఏమిటి అనే ఆలోచన ప్రతి కాంగ్రెస్‌వాదిలో వుంది. అందువల్లే యెవ్వరూ ముందు కాలేస్తులేరు.

చిత్తూరు సమావేశానంతరం తిరిగి పోతూ, కొందరు ముఖ్యులు నెల్లూరులో ఆగి, మేగోరె అతిథ్యంలో ప్రశాంతంగా సమాలోచనలు జరిపారట. ఆగినవారిలో వెంకటరెడ్డి, పిచ్చమనేని, సత్యనారాయణరావు వగైరావగైరాలుంటా వున్నారు. సుదీర్ఘచర్చలపిమ్మట వీరు వచ్చిన నిర్ణయం—రాజీనామాలిచ్చివున్న 85 మందిలో ఒక్కరు వెనుకంజవేసినా తక్కినవారూరాజీనామా యిచ్చేదిలేదు; కొత్తపార్టీలో చేరేదిలేదు అని అట. ఈవిషయం వేగోరె వ్యయంగా ఈవిమర్శకుడికి చెప్పారు.

కాకినాడ సమావేశసమయంలో రాజీనామాలు సమర్పించిన 85 మందిలో కొందరు వ్యక్తిగతంగా కాంగ్రెస్ అధ్యక్షుడికి లేఖలు వ్రాసుకున్నారట.—సర్వ ధర్మల్ల మేము సంతకాలు పెట్టామేకాని, నిజంగా రాజీనామా యివ్వడం మా ఉద్దేశ్యం కాదు అని వారు విన్నవించుకున్నారట. ఈవిధంగా 30,40 మంది వ్రాసివుంటారని వదంతి. కాకినాడసభకు హాజరైనవారిలో చాలమంది చిత్తూరుసభకురాలేదు. దీనిబట్టి అర్థమయ్యేది రాజీనామాపత్రాలు సమర్పించిన 85 మందీ రాజీనామాకు సిద్ధంగాలేరుకాబట్టి; 85 లో ఒక్కరు జారిపోయినా తక్కినవారూ పోయేవాళ్ళు లేదని తీర్మానించుకున్నారుకాబట్టి—కొత్తపార్టీ లేదు, అందులో కాంగ్రెస్ వాళ్ళు చేరబోయేదిలేదు అనుకోవడం పొరపాటుకాదు. పైగా మూకమ్మడిగా రాజీనామాలు పంపడంకాదు; రాజీనామా యివ్వదలచుకున్నవారు ఎవరికివారుగా వ్యక్తిగతంగా పంపుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశమట. మూకవుమ్మడితో తప్ప, వ్యక్తిగతంగా తమకుతాముగా రాజీనామాలు పంపేవాళ్ళు ఎంతమంది వుంటారు?

చిత్తూరుసభకు పోయివచ్చిన నెల్లూరు కాంగ్రెస్ నాయకుల్లో కొందరిని కదలించాము; ఎక్కడైనా కావచ్చుకాని వంగతోట కాడ కావకూడదన్నట్లుగా వుంది వారివైఖరి. కాంగ్రెస్‌నుంచి బైటకుపోయేవాళ్ళు లేదని వారు స్పష్టంగాచెప్పారు. చిత్తూరుకు మేగోరె, ఆదిశేషు, ఓరేపల్లి, సుందరపల్లి, కొండపనాయుడు, వెంకటేశ్వరం నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గోపూరు-బుచ్చి-వెంకటాచలం సమితి అధ్యక్షులు హాజరయ్యారట. హాజరుకాని ముఖ్యులు పాపిరెడ్డి, వెంకటగిరిరాజా, పిట్టల, దేవ రామగోపాలరెడ్డి.

కాంగ్రెస్‌వాదుల కర్తవ్యాన్ని నిర్ణయించుకొనటకు ఏర్పాటుచేసుకున్న సభకు కాంగ్రెసేతరులనుకూడా ఆహ్వానించడంలో ఔచిత్యంలేదు. అటువంటి సభలో స్వతంత్ర ఆలోచనలు, స్వేచ్ఛాచర్చలు, సముచిత నిర్ణయాలు జరిగే అవకాశం ఎట్లావుంటుంది? నిర్ణయం బహుళ సంఖ్యాకుల అభిప్రాయాలకు, అభిరుచులకు అనుగుణంగా లేనప్పుడు అది ఎట్లా అమలు జరుగుతుంది?

శ్రీనివాసులురెడ్డి వివరణ

శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మొన్న ఫోనుచేసి, రాజీనామాల సమస్యనుగూర్చి వివరించాడు.

తానొక్కడినే రాజీనామా యిస్తానని ఎన్నడూ చెప్పలేదు; జనవరి 27 తేదీ నెల్లూరు సభలో ఆ విషయమై తన వుపన్యాసాన్ని ఏ పత్రికా సరిగా ప్రకటించలేదు; వివరణంతా వదలిపెట్టి 6 తేదీ తాను రాజీనామా యిస్తానన్న మాటను మాత్రం ప్రకటించాయని; దానివల్ల ప్రజలు తాను మాటతప్పిన వాడుగా భావిస్తున్నారని శ్రీనివాసులురెడ్డి చెప్పాడు. రాజీనామాలవల్ల రాజ్యాంగ ప్రతిష్టంభనరాదని 29 మంది సభ్యులకో శాసనసభ జరిగే అవకాశమున్నందువల్లను, రాష్ట్రపతిపాలన మూడేళ్ళవరకు కొనసాగించే అధికారం వున్నందువల్లను రాజీనామాలవల్ల ప్రయోజనంలేదని చెపు; శాసనసభ్యులందరినీ కృష్ణదేరాన కాకతీ అంతర్యక్రియలు జరిగినచోట 6 తేదీ రాత్రి సమావేశపరచి, వారిచేత రాజీనామాలకు వొప్పించేట్లుంటే, మొదటి రాజీనామా తనదిగా వుండగలదనిమాత్రం తాను చెప్పానని శ్రీనివాసులురెడ్డి వివరించాడు.

ఈనెల 11 తేదీ విజయవాడలో తనమీద జరిగిన దాడినిగూర్చి చెపుతూ—అది యువకులు తమతటతాము జరిపింది కాదని; మద్రాసునుండి ఒకరు విజయవాడలోని న్యాయవాది అయిన ఒక మేజిస్ట్రేట్‌కు (శ్రీనివాసులురెడ్డిగారు అతని పేరు చెప్పారుకాని, జ్ఞాపకంలేదు) ఫోనుచేసి, తనను అవమానపరచవలని చెప్పారని; ఆ మేజిస్ట్రేట్ తనమీదకు జనాన్ని పంపాడని; వారి ఒత్తిడితో తాను రాజీనామా పత్రాన్ని వ్రాస్తుండగా, ఆ వచ్చినవారు ఆ మేజిస్ట్రేట్‌కు ఫోనుచేసి ఎవరికి వ్రాయాలని తనము దే అడిగారని; పత్రాన్ని వారి చేతికి యిచ్చిన తర్వాత ఆ మేజిస్ట్రేట్ నాయకుని చేత తనకు 'కంగ్రాచులేషన్స్' చెప్పారని శ్రీనివాసులురెడ్డి వివరించాడు. ఆ మేజిస్ట్రేట్ నాయకుడు తనతోటి ముషీరాబాద్ జైలులో వుండినవాడేనని శ్రీ శ్రీనివాసులురెడ్డి వెల్లడించాడు. కాకినాడ సభలో ముందు సంతకం చెయ్యకొంతతూ మాట్లాడినందువల్ల, తర్వాత తనను గెరావ్ చేయడం జరిగిందని శ్రీ శ్రీనివాసులురెడ్డి చెప్పాడు. శ్రీ లచ్చన్నను సమ్యుక్తాఅనుసపార్టీకి చెందిన రత్నసభాపతి ఎందుకు రాజీనామా యివ్వకూడదు అని ప్రశ్నించాడు శ్రీనివాసులురెడ్డి.

ఇదీ శ్రీనివాసులురెడ్డిగారి వివరణ ఇందులో గమనించతగింది - జనవరి 27 తేదీ తన వుపన్యాసాన్ని జమీన్‌రైతు తప్ప అన్ని పత్రికలు తప్పుగా ప్రకటించాయని చెప్తున్నాడు శ్రీనివాసులురెడ్డి. జమీన్‌రైతు ఒక్కటే పాక్షికంగా ఆ విధంగా వక్రంగా ప్రకటించడం అరోపించనందుకు సంతోషం. కాని అన్ని వార్తలూ, అన్ని వుపన్యాసాలు వక్రమంగా రిపోర్టుచేసే అందరు రిపోర్టరులూ పొరపాటు పడినారనా శ్రీనివాసులురెడ్డిగారి వద్దేశ్యం? వాళ్ళందరూ మూకవుమ్మడిగా పొరపాటు పడినారనే అనుకుందాం రెండు నెలలైనాకిదా; తన ప్రసంగం సక్రమంగా రిపోర్టు చేయబడలేదని, తాను మాట్లాడింది ఇది అని పత్రికలకు సవరణ పంపకూడదా? ఈవివరణ అప్పుడే ఇవ్వకూడదా? విజయవాడ, కాకినాడ సంఘటనల తర్వాతకాని పత్రికల పొరపాటు గురుతు రాలేదా? దప్పట్లతో, పెహ బాజాలతో వర్తు తెలియకుండా మాట్లాడి, ప్రతికూల ఫలితాలెదురైనప్పుడు పత్రికల వారిమీద నిందారోపణం న్యాయమా?

శ్రీ వాసులురెడ్డిగారిని ముట్టడించారని మేము సంతోషపడలేదు; సంతోషపడము. కాని వ్యర్థ ప్రసంగాలవల్ల ఈవిధంగా చిక్కులు తెచ్చికొంటున్నందని గమనించమనడమే మా వుద్దేశ్యం. అటువంటి గుర్తింపు ఎన్నటికైనా మంచిది.

రైతుసభ— బ్యాంక్‌లో

26 తేదీ ఏర్పాటైన అభ్యుదయ రైతు సంఘం సభ టవున్‌హాలులో కాకుండా, కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి మిద్దెమీద జరుగుతుందని కార్యదర్శి తెల్పుతున్నాడు.

సభలో చర్చనీయాంశాలు రైతులను ఆందోళనపరుస్తున్న సమస్యలు. అటువంటి సభకు తగ్గు ప్రకటన విజ్ఞప్తి చేయాల్నా? హాలైనా దొరికే, ఆ సభ తీర్మానాలకు విలువుంటదు, బలముండదు.

సభలు— సమ్మె విరమణలు

ఈనాలుగు నెలలగ్గాను టౌనో ప్రశాంతంగా బహిరంగసభ పెట్టి సమైక్యతావాదం వినిపించచేసిన ఘనత మార్క్సిస్టులకు దక్కింది. 18 తేదీ మార్క్సిస్టులు సమైక్యతాశిబిరం జరిపి, కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో సభపెట్టారు. టవును రోడ్డులో ఊరేగింపు చూస్తుండిన కొందరు 'జైఆంధ్ర' అన్నారు దాంతో కొంత అలజడి రేగింది; క్షణాల్లో సి ఆర్ పి. దిగింది. సి ఆర్.పి. దర్శనంతో ఎక్కడివాళ్ళక్కడ చెల్లాచెదరైపోయారు. ఊరేగింపు, సభ యథావిధిగా జరిగిపోయాయి. శ్రీమతి స్వరాజ్యం, శ్రీ జక్కా వెంకయ్య వగైరాలు ప్రసంగించారు.

శ్రీ ఆనం వెంకటరెడ్డి వార్డు వార్డుకు మీటింగులు పెడుతున్నారు. ఆర్భాటం లేకుండా చల్లగా, మెల్లగా సమైక్యతా ప్రచారం సాగిస్తున్నట్టున్నారు.

• • •

ఎన్. జి. ఓ లకన్నా ముందుగానే లాయర్లు సమ్మె మొదలుపెట్టారు కోర్టు బహిష్కరణను విరమిస్తూ 19 తేదీ తీర్మానం చేశారు. ఎన్ జి ఓ లు సమ్మె విరమించనిదే లాయర్లు కోర్టుకు వెళ్ళే ప్రయోజనం వుండదు.

21 తేదీ నుండి మునిసిపల్ ఉద్యోగులు ఆఫీసుకు వెళ్ళడం ప్రారంభించారు. మొత్తం 150 మంది ఉద్యోగులుగ్గాను 23 తేదీ 82 మంది ఆఫీసుకు హాజరయ్యారట.

ఒకేరోజున రెండు బంద్‌లు!

21 తేదీన రెండు బంద్‌లు జరిగాయి! ఒకటి కాంగ్రెస్ఫోషలిస్టుఫోరమ్ అఖిలభారత విద్యార్థిల సంఘంవారిది; ఎరోటి సిపాయి పాదియత్మయా దళితరపున రైతుమిల్లర్లది. కాకతాళీయంగా రెండూ కలవటంట్టి పాక్షికంగా జైలాంధ్రులు విజయవంత మయ్యాయి. లేకపోతే, విద్యార్థికి కడుపుమాడితే వారి సమస్యలు మనకెందుకైనా పట్టాయా, ఎప్పుడైనా పానుకూడా దూపాడాం? ఆ మధ్యాహ్నం శ్రీ ఎల్.వి. కృష్ణారెడ్డి నాయకత్వాన విద్యార్థులు చిన్న వూరేగింపుజరిపి; డి వై. ఎస్. పి. ఆఫీసు ముందు పికెటింగ్ చేశారు. 12 మంది విద్యార్థులతోకూడా శ్రీ కృష్ణారెడ్డిని అరెస్టు చేశారు.

సాయంకాలం టౌనుహాల్లో వి. ఆర్. కాలేజి లెక్చరరు శ్రీ ఎస్. ఆర్. రమణయ్య అధ్యక్షతన సభ జరిగింది. టౌనుహాలు గేటుకు కాంగ్రెసు జండాలుకట్టి, ఆంధ్రసేన వచ్చి వూడదెరికారు. 12 జిల్లాల్లో ఎక్కడా కాంగ్రెసు జెండా ఎగరడానికి లేదన్నారు. ఇంతలో పోలీసువ్యాను రావడంతో సర్దుకోవడం జరిగింది మళ్ళీ జెండాలు ఎగిరాయి. ఇంతకూ అవి కాంగ్రెసు జెండాలుకావు; జాతీయపతాకాలు.

సభలో వి. ఆర్. కాలేజి లెక్చరరు శ్రీ ఎం. పట్టాభిరామిరెడ్డి, కావలి కాలేజికి చెందిన శ్రీ ఎన్. వి. రమణయ్య, వృద్ధ కాంగ్రెసువాదుడు శ్రీ బిరుగంటి వెంకటసుబ్బయ్య ప్రసంగించారు. బిసెంట్రో ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ 200 డ్జాలను లైసెన్సు లివ్వనన్నదట. అన్యాయంది

— 6 వ పేజీ చూడండి

(5వ పేజీ కొరవ)

వారి వుద్యమ నిస్సహాయం కయుంటాయన్నాడు. పాలిస్తూడలేరులకు, రాడీకాసికి ఎద్దునుండి దోరని, అద్దతులు మార్చుకోవాలని హెచ్చరించాడు. 'నేను ఆ అరుగుమీద, ఈ అరుగు మీద కూర్చున్న వర్కర్నేకాని, నాకు పెద్ద రాజకీయాలు తెలియవు. నేను లెటిస్టు దరిపార్టీసమావేశంలో మాట్లాడినతర్వాత పి. వి నన్ను అభినందించాడు. ఒక జిల్లాస్థాయిఖుడు నీరుగారిపోయి నెల్లూరు కార్చి 'రైలంఫ్లి' అన్నాడు. ఇదీ వీరి వుద్యమం' అన్నాడు వెంకటరెడ్డి.

★ ★ ★

22 తేదీ సాయంకాలం పొదలకూరు సమితి ఆవరణంలో పార్లమెంటుసభ్యుడు శ్రీ ది. కామాక్షయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో కూడా విశేషకర్తలు, యువ వుపన్యాసాలు ఆనం సంజీవరెడ్డి ఎన్. జి. ఓ లను రాజకీయాల్లో కొక్కం కల్పించుకోకుండా సమ్మె విరమించమన్నాడు 'కొత్తపార్టీ పెడామంటున్నారు పెట్టనివ్వండి పీడావదలిపోతుంది. అప్పుడు మళ్ళీకాదుకొందరు అందులో చేరకుండా! ఆంధ్రసేనవారు నిజంగా సింహాలే అయితే ఆ జారిపోయేవాళ్ళనుపట్టుకోవాలి' అన్నాడు సంజీవరెడ్డి — మంచి కార్యక్రమమే యిద్యాడు!

—

ప్రకటన

కావలి కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో డైరెక్టరుగా యెన్నుకొనుటకు నవరించేయబడిన వైలాస్ నమస రించి 20 షేర్లు (రూ. 100) కట్టియుండవలెను. రాబోవు ఎన్నికలలో పోటీచేయదలచువారు ఈ విషయమును గమనించ ప్రార్థన.

వై. పి. ఆళ్వారుశెట్టి,
ప్రెసిడెంటు.
కావలి, 20-3-78.

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం
జన్నవాడ :: నెల్లూరు జిల్లా.

పై దేవస్థానమునకు భక్తులవల్ల కానుకలుగా రాబడినవస్త్రములను బహిరంగవేలములలో ఈక్రిందివిధముగా విక్రయించబడును.

తేది	వారము	సమయము	స్థలం
30-3-78	గురువారం	సా. 4-8	జన్నవాడ దేవస్థానం
31-3-78	శుక్రవారం	సా. 4-8	,,
1-4-78	శనివారం	,,	,,
2-4-78	ఆదివారం	ఉ. 8-11	శ్రీ కన్యకాపరమేశ్వరి
		సా. 4-8	దేవస్థానం స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు.
3-4-78	సోమవారం	,,	,,
4-4-78	మంగళవారం	,,	,,

ఇట్లు
ట్రస్టుబోర్డు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

వివాహమునకు—ముందు—వెనుక పోయిన యవ్వనమును తిరుగాపొందండి.



మీవ్యాధి తీవ్రమైనను దిగులుపడవద్దు. పుంసత్వ శక్తిహీన ఇంద్రియ బలహీనత, కాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత, నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట (మదీనా హోటల్‌కు ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

సమైక్యతా సభల కోలాహలం

వేర్పాటువాదుల ఆర్భాటం కాస్త తగ్గ ముఖం పట్టినసమయంలో సమైక్యతా వాదులంగోతాం బిగించి రంగంలోదిగి అప్పుడప్పుడే సభలు పెడుతున్నారు. ఉభయ కొట్టడం ఒకవైపునుండే జరుగుతుండేది, ఇప్పుడు రెండోవైపుకూడా ప్రారంభమైంది. వార్డు మీటింగులు, రహస్య సమావేశాలుగా మొదలైనవి, గతవారం నుండి బహిరంగ సభల్లో సుకీర్తనాన్యాసాల స్థాయికి చేరుకొన్నాయి. ఎందుకల్లనో సమైక్యతా వాదులు నెల్లూరును వదిలేసి ఇతర తాలూకాల్లో సభలు పెడుతున్నారు. బహుశా అట్నుంచి నరుక్కొస్తున్నారేమో!

20 తేదీ ఆత్మకూరులో, 22 తేది పొదలకూరులో సమైక్యతావాదుల బృందం బహిరంగ సభలు పెట్టింది. ఆత్మకూరు దాక ప్రత్యేకత ఒక్కటే సర్పంచ్, సమితిరాజా, శాసనసభ్యుడు, ఆ నియోజక వర్గ వాసి అయిన పార్లమెంటు సభ్యుడు– అందరూ 'తైలం వ.' లే; అంటే సమైక్యతావాదులే! అతివేల్ల కాలోలు 20తేది సభ, ఉత్సాహం తప్పెట్లు మేళాలు టపాసులు కోలాటాలతో కోలాహలంగా జరిగింది. సమైక్యతావాదులకు రక్షణ యిస్తుండిన సి ఆర్ పి వారికి ఆత్మకూరు, పొదలకూర్లలో పార్టుఫోలియో మారి, వేర్పాటు వాదుల ఉత్సవము దు రావలి వచ్చింది. మరొక విశేషం– సభల్లో చిన్న పట్టిపెళ్ళగాడుకదా, పిల్లపెంకుకూడా పైకి లేవలేదు. ఉపన్యాసాలన్నీ సాఫీ నే సాగిపోయాయి. ప్రాయకూడని మాటలు ఎక్కడా దొర్లలేదు.

ఆత్మకూరు సభకు ఎం ఎల్ ఎ. శ్రీహరినాయుడు అధ్యక్షత వహించాడు. సమితి రాజా శ్రీ సి. వి. కృష్ణారెడ్డి తమను వేర్పాటువాదులు తుక్కు లు గాడిదలుగా వర్ణించారని, ఏకనైనా సభ్యత నేర్చుకోక పోతే వాదాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరించాడు.

మాల్ని విశ్వాసంగల కొక్కల్తో పోలిస్తే మనం బాధపడ్డమెందుకు?–అన్నాడు శ్రీ ఆనం వివేకానందరెడ్డి. ఒక్క ఓటు లేనివార్ని తీసుకొచ్చి తాను పదవులలంకరింపజేస్తే వారే ఇప్పుడు తనకు వ్యతిరేకులై ప్రత్యేక వాద నాయకులుగా చలామణి అవుతున్నారని, కొత్తపార్టీ పెట్టినా దాట్లోకి పోవడం, తిరిగి దీంట్లోకి రావడం వారికేమీ కొత్తకాదని ఆయనన్నాడు.

ఎం. పి. శ్రీ జనార్దనరెడ్డి. ఉద్యమం ప్రారంభమైన ఐదు నెల్లలో ఐదు ముక్కలైందని; ఉద్యమనాయకులు పులిమీద స్వారీచేస్తున్నారు, అది ఎక్కడికి తీసుకపోతుందో వాళ్ళకే తెలియదు, దిగితే ప్రాణాలు తీసే ప్రమాదముందని; 71 ఎన్నికల్లో కాంగ్రెసును వ్యతిరేకించిన శక్తులే ఈనాడు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నాయని; ఉద్యమ నాయకులు సేకరించిన నిధులకు లెక్కచెప్పలేక పోతున్నారని; దేశానికి ఏ అరిష్టం పట్టినా బాగుపడే తన నియోజకవర్గ శాసనసభ్యుడు అయిన సోదరులు ఒకరు ఉల్లుకట్టుకొంటుంటే, ఒకరు ముహూర్తం పెళ్ళిచేసుకొంటుంటే, ఒకరు సిరిమహోత్సవం పూర్తిచేసుకొంటున్నారని విమర్శించాడు. సమైక్యరాష్ట్రంలోనే తెలుగుజాతి పురోగమనం అన్నాడు.

కమ్యూనిస్టు శ్రీ మోటుపోతుల శంకరయ్య యథార్థ విషయాలు బయటపెట్టడానికి కామ్రేడ్ ప్లాట్‌ఫాంకు సిద్ధంగా వున్నామన్నాడు.

శ్రీ ఆనం వెంకటరెడ్డి మహోద్రిక్తంగా మాట్లాడాడు. నెల్లూరు తాల్పులకు కార్యులు తనయింటిమీదికి దండెత్తివచ్చిన నాయకులేనంటూ, అస్తూబస్తుట్టా వారు శాంతం ప్రదర్శించిన చేసినా అపాయం తరగదన్నారు. ఆంధ్రలో తెలంగాణాలో ప్రత్యేకవాదులది మెజారిటీ వుండగనుగ అందరం ఒక పార్టీగా ఏర్పడి మంత్రివర్గం ఏర్పరుస్తామంటే ఒక ప్రత్యేకవాది అయిన శాసనసభ్యుడు సూచించాడని, దాన్నిబట్టి

—శేషం 4 వ పేజీలో

రామచంద్రా రెడ్డి

(మొదటి పేజీకొరవ)

రెడ్డిగారి జీవితవిశేషం అదే. వారి జీవితం అధికారంలో కంటే, ఉద్యోగం లేని కాలంలో గడచింది. కాని ఆనాడు కాని ఏనాడుకాని ఆయన తీరు పద్ధతులు మారలేదు; ఆయన కీర్తి మొక్కవోలేదు; ఆయన ప్రజలలో మరుపుకురాలేదు. ఒడిదుడుకులులేని ఆయన గంభీరవర్తనే ఆయనకట్టి ప్రజలలో గౌరవ పూజ్య భావాలు కొరవడకుండటకు కారణమని మా అభిప్రాయం.

పెద్దగా మాట్లాడరు; వరుసంగా పలుకరు; నొప్పించలేదు; అపకారం చేయరు; అభిప్రాయాలు మార్చుకోరు; వేషాలు వేయరు– మార్పు అనేదే రామచంద్రారెడ్డి గారి నిఘంటువులో లేనట్లనిపిస్తుంది. స్థిరమైన నడకతో, మార్పులేని రూపుకు మారుపేరని చెప్పవచ్చు శ్రీ రామచంద్రా రెడ్డి. అది జస్టిస్‌పార్టీ గాని, స్వతంత్రపార్టీ కాని ఆయన మితవాది; జస్టిస్‌పార్టీ వాళ్లందరూ స్వాతంత్ర్యానంతరం మారిపోయారుకాని, ఆ మార్పు రామచంద్రారెడ్డిగారి దరిదాపులకుకూడా పోలేకపోయింది. రాజసం ఉట్టిపడేతలపాగా,పొడవుకోటు, పొట్టి ధోవతి– ఇదీ ఆయన రూపు రాజకీయ వాదిగా, వ్యక్తిగా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేశారు శ్రీ రామచంద్రారెడ్డి.

శ్రీ రామచంద్రారెడ్డి జస్టిస్‌పార్టీ ప్రముఖుడు; మూడుసార్లు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికైనారు 1930 లో 36 వ ఏట కౌన్సిల్ అధ్యక్షుడయ్యాడు. న్యాయశాస్త్ర కోవిదులనుతప్ప వరించని ఆ పదవి, సామాన్య పట్టభద్రుడైన శ్రీ రామచంద్రారెడ్డిని వరించింది. అపూర్వమైన గౌరవం అది. ఆ న్నర సంవత్సరాలపాటు నిష్పాక్షికంగా, సమర్థవంతంగా ఆ పదవిని నిర్వహించారు; దానికి వన్నె తెచ్చారు. రామచంద్రారెడ్డిగారు నిర్వహించిన ఏకైక రాష్ట్రపదవి అది. వారికి గుర్తింపు తెచ్చిందికూడా అదే. ముప్పయి నాలుగేళ్ళ యవ్వనంలో నెల్లూరు జిల్లా బోర్డు అధ్యక్షుడయ్యాడు. ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్, సిండికేట్ సభ్యుడుగా వుండినారు. మరెన్నో పదవులను అలంకరించారు.

1937 లో శాసనసభకు రామచంద్రారెడ్డి–గోపాలరెడ్డిగార్ల మధ్య జరిగిన పోటీ చరిత్రాత్మకమైనది ఆ ఓటమితో ఆయన తిరిగా శాసనసభకు పోటీచేయలేదు. 1952 లో కాంగెస్ అభ్యర్థి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారిని ఓడించి ఇండిపెండెంటుగా పార్లమెంటుకు ఎన్నికైనారు. 25 ఏళ్ల అనంతరం, 1962 లో పార్లమెంటుకు రామచంద్రారెడ్డి – గోపాలరెడ్డి గార్లమధ్యనే పోటీ కేటస్థించడం వైచిత్రం. ఆ ఓటమితో రామచంద్రారెడ్డిగారు ఎన్నికల రాజకీయాలకు స్వస్తి చెప్పారు. ఆ తర్వాత రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షతనుతప్ప, మరేపదవినీ నిర్వహించలేదు.

సోమశిల ప్రాజెక్టుకోసం శ్రీ రామచంద్రారెడ్డిగారు కలలుకన్నారు. దాని కొరకు అవిరామంగా కృషిచేశారు. పార్లమెంటు సభ్యుడుగా ఆయన కేంద్రమంత్రి శ్రీ హాఫీజ్‌ రప్పించి, సోమశిల చూపించారు గవర్నరు శ్రీ త్రివేదిచేతకూడా సోమశిల సందర్శింపచేశారు దానికొరకు ఎన్నో సభలు పెట్టారు; రైతులను సంఘటిత పరచుటకు విశ్వప్రయత్నం చేశారు. ఆయన సదా రైతు శ్రేయోభిలాషి; ఆయన భూస్వామ్యవర్గానికి చెందినవాడేయైనా, సంస్కరణల విష్టానికి ఒకనాడు చిన్న దైనకూడా లోనుకాకతప్పదనే విశ్వాసంతో పరిమితులను వ్యతిరేకించేవారు భూపరిమితులు ఆయన హృదయాన్ని కలత పరచాయి. రైతుల అనైక్యత ఆయనకు తీరని నిరుత్సాహాన్ని కల్గించింది.

భాషాభిమానిగా, సారస్వత పోషకుడుగా కూడా శ్రీ రామచంద్రారెడ్డి కీర్తి గడించారు. 'స్వతంత్ర' పత్రిక ద్వారా రచయితగా పరిచితులయ్యారు. రాజకీయంగా 'జమీన్‌రైతు' రామచంద్రారెడ్డిగారికి బద్ధవిరోధి. కాని ఆయన 'జమీన్‌రైతు' కు అభిమాన పాఠకుడు చందాలేదీ మాకంటే ఆయనకే గుర్తుండక్కర్లేదా ఆలేదీ! చెక్కులింకా వచ్చేవి. అంత సంస్కార సంపన్నుడాయన.

రామచంద్రారెడ్డిగారి మరణంతో నెల్లూరు జిల్లా ఒక పెద్దతలను కోల్పోయింది; జిల్లాకు తీరనిలోటు ఏర్పడింది. దివంగతులైన ఆ మహావ్యక్తికి జోహార్లు చెప్తూ, వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

—

మాటకచేరి

(8వ పేజీకొరవ)

బడ్డాయి. అసలు వ్యాఖ్యానించరానిది మీరెవరు? – అని నిలేసి ప్రశ్నిస్తున్నారు; వ్యక్తిగతమైన ప్రోత్సహిస్తున్నారు. అనా ఈ ధోరణిని అన్ని పత్రికలూ సహనంతో భరించాయి, మూగగా వేదన చెంది తూ అనుభవించాయి. ఏవో ఒకటి రెండు దిన పత్రికలు మటుకూ తాకీ తగలకుండా, అంటీ అంటకుండా, ఏమిరాస్తే ఏమౌతుందో అనే భయంతో, బహుజాగ్రత్తగా సంపాదకీయాలు రాశాయి. అంతేకాని ఇది దారుణం, ఇది ప్రమాదకరం, ఇది దుస్సాంప్రదాయం, ఇది అవాంఛనీయ పరిణామం, ఇది మన దౌర్భాగ్యం అని ఏ పత్రిక ధైర్యంగా గట్టిగా చెప్పలేకపోయింది.

అవం చేయగల్గిన 'టైమ్స్ ఆఫ్ ఇండియా'ను మనసార అభినందిస్తున్నాడి కలమిస్తు.

—

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీకొరవ)

అవతరణం నో నరారణం వో హోరుకాలేదు. పి. వి వారి చేతుల్లో చిక్కుకున్నాడు. బ్రహ్మానందరెడ్డి సోదరుడుగా వత్త అగస్త్యభ్రాతగానే చలామణి అవుతూన్న శ్రీ వెంగళరెడ్డికి నేత్రూహ సమావేశంలో రాజకీయ అదృష్టం వచ్చింది. ఆయన ఎవరికోసం యీ నాటకం ఆడుతున్నాడో మాత్రం తెలీదు.

నెలాఖరువరకు అడ్‌హాక్ కమిటీ సభ్యులు తిరిగిక పార్టీ నియమావళి రచన జరుగుతుంటన్న విషయం కాలహరణకు ప్రయోజనపడవచ్చు. కాని నిత్యూరుతీర్మానము మాత్రం తొందరపాటుతో కూడినది అనేదాంం చాలామందికి వుంది; ఎందుకంటే మళ్ళీ ఉద్యమం కాంగ్రెసేతరవర్గం పేరుతోనే సాగాల్సివచ్చింది విధ్వంసకాండ, హింసాత్మకధానం పర్వాలు అయిపోయాయి. రాజ్యాంగ సంక్షోభం అనేది వీరు వీడచేసినా వచ్చేదిలేదని శ్రీనివాసులు రెడ్డి ఉవాచకదా! వేర్పాటువాదుల ప్రభుత్వం ఏర్పర్చాలనుకొన్న వీరి కలలు రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టించడానికి మొక్కలిమెట్టు తీరా వీరు భయపడుతున్న శాసనసభరద్దు జరిగితే ఎవరికివారుగా వీరంతా ఎన్నికలహడావుడిలో పడవల్సిన వారేకదా!

వీరందరూ కాంగ్రెసునుండి బయటికి వచ్చి వేరేపార్టీ అనేదరికి తదితర ('ఆ రెడ్డిజన' వర్గానికి) వేర్పాటు నాయకులకు వచ్చివెలగకాయ గొంతుకపడ్డట్టు అయింది. నసేమిరా వీరు కాంగ్రెసునుండి వేరుపడరనే వారి అభిప్రాయం.

అందుకనే జనసంఘంవారు మొరపెట్టేశారు. వేరేపార్టీ అవసరంలేదు, పంటుగా కృషిచేస్తే చాలునని. నిజంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఆసక్తివుంటే మా పార్టీలో చేరండి, మీమీపార్టీలను వదలండి అనవచ్చుకదా! అ పరిస్థితుల్లో జనసంఘం, స్వతంత్ర. పాతకాంగ్రెసువారు పార్టీలను వదడానికి సిద్ధమా? వారి చిత్తశుద్ధికి అది పరీక్ష.

పాత కాంగ్రెసు వారులు మాత్రం పైఅటారు ఎందుకంటే– దాకి వాదించినాడే ప్రయత్నాలు జరిగేట్లు యీ ఉద్యమ నాయకత్వం వెంకటరెడ్డికి కట్టబెట్టవచ్చునుకదా! మరి ఆ అభిప్రాయాన్ని జనసంఘం, స్వతంత్రలను ఏమంటుంది? సి. వి. కె. రావుకు సచ్చుడు; శ్రీనివాసులు రెడ్డికి అభ్యంతరం వుండకపోవచ్చు ఏది ఏమయిన పరిస్థితులు ఆ విధంగా పరిణతి పొందినవాడు నాటకం రక్తికడుతుంది.

పిలిచెప్పినా పి వి సుబ్బారెడ్డి నాయకత్వం కాంగ్రెసువాదులను గమ్యస్థానానికి తీసుకొని వెళ్లలేదని తెల్చిపోయింది.అందుకనే సందర్భశుద్ధిలేని తీర్మానాల్లోనే ఉద్యమం చిగిలిపోయింది. కాంగ్రెసు వేర్పాటువాదులకు పి.వి. నాయకత్వం వదిలితేగాని దారితెన్ను కనబడదు. కాని పిల్లికి గంట కట్టే ఎలుకలు ఎక్కడనుండివస్తాయి? విసిగి యువకులే ఆలోచించాలి!

—

(4వ పేజీ కొరవ)

కాం. సో. ఫోరమ్ తరఫున ఎంత ప్రయత్నించినా లైసెన్సులిచ్చడం జరగలేదట విసిగి, వేసారి పికెటింగులకు, అరెస్టులకు పూనుకొన్నామన్నారు ఎస్ పి. అనవసర జాప్యం చేస్తున్నాడని విమర్శించారు.

మేము ఎస్ పి నడిగితే, టౌన్లో 1191 రిక్షాలు, 1900 మంది రిక్షా డ్రైవర్లు వున్నారని; వారిలో కృష్ణారెడ్డి సంఘంలో వున్న వారిసంఖ్య స్వల్పమే అయినా రెండు సంవత్సరాలలో లైసెన్సులివ్వటం తమ సంఘానికే ఇవ్వాలంటున్నారని ఆయన అన్నారు. లైసెన్సులివ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కూడా చెప్పారు.

ఈ రిక్షాకార్మికుల సమస్యలపట్ల కాలేజి లెక్చరర్లు ఉత్సాహం చూపడం హర్షణీయం. రాజకీయ సైద్ధాంతికావగాహన కల్గిన విద్యాధికులు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం, సభల్లో ప్రసంగించడం మంచిమలుపు. అందులోనూ వి ఆర్. కాలేజి లెక్చరర్లు చొరవ చేసుకోవడం సంతోషించదగిన సంగతి.

2 తేదీనుండి ప్రతిరోజూ పదిపన్నెండు మంది రిక్షావాళ్ళు పికెటింగుచేసి అరెస్టవుతున్నారు. కృష్ణారెడ్డికి బెయిల్ యిచ్చారు.

సంగీత విందులు

టౌన్‌హాలు ఆవరణంలో 24 తేదీ నుండి చెవులకు విందుచేసే త్యాగరాజోత్సవాలు ప్రారంభమౌతాయి. 25 తేది శ్రీమతి నేదునూరి కృష్ణస్వామి, 26 కల్యాణరామన్, 27 సాత్తూరు సుబ్రహ్మణ్యం, 28 పద్మశ్రీ డి ఎన్. కృష్ణన్ (వయోలిన్), 29 రాధా వారియర్, 30 కె. చంద్రమౌళి కచేరీలు వుంటాయి.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పాతవి	పుట్టి	700-00
,,	కొత్తవి	,,	650-00
ఐ ఆర్. 20		,,	590-00
మసూరి		,,	680-00
ఉర్పర్లు		,,	460-00

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 9-00
విడిప్రతి	రు. 0-30

నాటక పోటీలు

కళాసమితి ఆధ్వర్యమున 6-6-78 నుండి 10-6-78 వరకు బుచ్చిరెడ్డి పాలెంలో నాటక, నాటిక, ఏకపాత్రాభినయముల పోటీలు నిర్వహించబడును. పోటీలలో ఎవరైనను పాల్గొనవచ్చును. గొప్ప నగదు బహుమతులుగలవు.

పై పోటీలకు పాల్గొనువారు "పత్తికొండ రామయ్య, కార్యదర్శి, కళా సమితి బుచ్చిరెడ్డిపాలెం నెల్లూరుజిల్లా" అను చిరునామాకు ఒకరూపాయ మనియార్డరుద్వారా పంపి దరఖాస్తుపత్రము మరియు నిబంధనావళి పొందవలయును. దరఖాస్తు పత్రములు స్వీకరించు ఆఖరు తేది 20-4-78.

ఇట్లు

యస్. హుసేన్‌పీరా

అధ్యక్షులు.

చెడుగుడు పోటీలు

బుచ్చిరెడ్డిపాలెం యంగ్ ఫ్రెండ్సు అసోసియేషన్ ఆధ్వర్యాన శ్రీరామనవమి సందర్భముగా జిల్లాస్థాయిలో ఏప్రిల్ 10, 11 తేదీలలో చెడుగుడు మరియు వైౖలు పోటీలు నిర్వహించబడును. పాల్గొనదలచువారు తమ టీముపేర్లను ఏప్రిల్ 5 లోగా క్రింది అడ్రసుకు పంపవలసినది. టీము రుసుము రూ. 3 లు. ఒకరూపాయ అడ్వాన్సుగా పంపవలెను. బహుమతి వివరములు: మొదటి బహుమతి: రూ. 116 రెండవబహుమతి: రూ. 58 లు.

కమిటీ అధ్యక్షుడు:-

మేనకూరు రామమోహన్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం.

ఇల్లు అమ్మబడును

వార్డు 5/19 ప్రకాశ్‌నగర్, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 35 అంకణముల స్థలములో 20 అంకణముల సిమెంటు కట్టడపు బావి, కరెంటు వున్నవి. ఖరీదు రూ 45 వేలు.

— వివరాలకు —

ఊర్వశీ

టెక్స్‌టైల్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు.



చిత్ర జగత్

★ రచన ఆత్రేయను గుర్తుచేయలేకపోయింది–
★ సంగీతం మహాదేవన్‌ది అనిపించలేదు–
★ మామూలు తెలుగుచిత్ర దర్శకులను అధిగమించ లేకపోయాడు డైరెక్టర్ రాజేంద్రప్రసాద్

కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రం

రామరాజ్యం

రామవిజేతవారి 'రామరాజ్యం' చిత్రాన్ని ఈమధ్య పత్రికలవారికి చూపించారు. ఈ చిత్రం రష్షెస్ చూసినప్పుడే విశేషాలు తెలియచేశాను. గ్రామరాజ్యం రామరాజ్యంలా వెలగొందాలనే సదాశయాన్ని ప్రబోధించే చిత్రం యిది. రామాపురంలోని శేషయ్య, ప్రెసిడెంట్ చంద్రయ్య, మునసబు, వైద్యుడు, కనకయ్య, శెట్టి చలపయ్య అంతాకలిసి డాక్టర్ శంకరాన్ని తమపూర్వో ప్రాక్టీస్ పెట్టేట్లుచేసి, వింతో ఐకమత్యంతో మెలుగుతూ, ఆ గ్రామంగా చెరువుత్రవ్వించి, స్కూలును స్థాపించి, తిన్నో సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటూ ఒక ఆదర్శగ్రామంగా రూపొం

బ్రహ్మానందరావు

దించుకునే పరిస్థితుల్లో కనకయ్య, చలమయ్యల ప్రేరణతో చంద్రయ్యను విలన్‌గా చేసి శేషయ్యమీద కత్తికట్టడం, కృష్ణార్జునులవంటెనున్న శేషయ్య, శంకరంమధ్యన కూడా విభేదాలు సృష్టించి కక్షలు పెంచుకొని గ్రామ రాజకీయాలను అల్లకల్లోల పరచటం– తుదకు శ్లయిమాక్సుకొచ్చి వీటన్నిటికి కారకులైనవారిని శిక్షించి మళ్ళీ ఆ ధ్యేయకారం రామరాజ్యం స్థాపించటం జరుగుతుంది.

ఈ ప్రధానకథకు అలంబనగా కొంత కుటుంబగాథకూడా జోడించబడి, అదు గడుగునా గుండె లిపిండేస్తుంటుంది. సెంటిమెంటల్ చిత్రాలను తీయటంలో బాబూరావు దిట్ట అనిపించుకున్నాడు 'రామాలయం'తో. ఈ 'రామరాజ్యం'తో అతనికి శాశ్వత ముద్రపడుతుంది. ఈ చిత్రంలో జగ్గయ్య, సావిత్రి పాత్రలపోషణ చాలాచక్కగా ఇరిగింది. బయట శాంతంగా వుండే శంకరం– ఇంట్లోకిరాగానే చిరుబురులాడ్తాడు. ఆవేశంతో అందర్నీ చీదరించుకుంటాడు. కాని మరుక్షణమే తగ్గిపోతాడు. పాలపొంగులాంటిది ఆయన కోపం. ఇక ఆయన భార్యగా సావిత్రి అతనికి ఎదురుతిరిగి సమాధానం చెప్పలేదు. వీరిద్దరి కూతురు రోజారమణి అతనికొక తమ్ముడు గోపి... ఇలా ఈ కుటుంబగాథకూడా గ్రామ రాజకీయాలతో ముడిపడి– ఇటు రంగారావు,ఆయన మేనకోడలు చంద్రకళలతో కథ నడుస్తుంది. ఇందులో కొంత సస్పెన్స్. రంగారావు పాత్రపోషణ– ఆనాటి 'పెళ్ళిచేసిచూడు' లోని ధూపాటి వియ్యన్నపంతులు గుర్తుకొస్తాడు. చంద్రకళ అల్లరిపిల్లగా బాగుంది. కొత్తనటుడు శరత్‌బాబు తొలిచిత్రంకాబట్టి కొంచెం వెరుగ్గానే వున్నాడు. అయినా రంగారావు, సావిత్రి, జగ్గయ్య లాంటి దిగ్గజాలమధ్యన అతని లోపం కనిపించకుండా పోతుంది.

సావిత్రికి యీచిత్రం మరో మెట్లు తీసుకొస్తుంది. జగ్గయ్య ఆపాత్రకు తనకు తానే సాటి అనిపించుకున్నాడు.

అయితే చిత్రంలో లోపాలు లేవని కాదు. చిత్రం మొదటి సగం జగ్గయ్య, సావిత్రి, రంగారావు, గుమ్మడిల పాత్ర పోషణతోనూ, వాటిని ఎస్టాబ్లిష్ చేయటానికి సమకూర్చబడిన సంఘటనలతోనే సరిపోయింది. రెండోభాగంలో యింకా బాగా చిత్రీకరించవలసిన గ్రామ రాజకీయాలు, ఎలక్షన్‌దృశ్యాలు, కోడిపందాలు మొదలైనవన్నీ చాలా ఫాస్ట్‌గా వెళ్ళిపోయాయి. ఈనాటి గ్రామరాజకీయాలు, ఎలక్షన్‌తతంగాలు బాగాచూపించివుంటే బాగుండేది. అప్పటికే చిత్రం పెరిగిపోతుందనుకున్నారేమో వీటిని తగ్గించారు.

అయితే చిత్రాన్నిచూస్తుంటే యివేవీ మనసులోకిరావు. చిత్రంఆద్యంతం ఇంటరెస్టింగ్ నడుస్తుంది. ఘంటసాల సంగీతం బాగుంది ముఖ్యంగా 'రామయ్యా నల్లనయ్యా' పాట చెప్పుకోతగ్గది. కుటుంబసమేతంగా చూడతగ్గచిత్రం 'రామరాజ్యం'

—తరువాత 7 వ పేజీలో

బంగారుబాబు

మన తెలుగుసినిమాలను ఎప్పుడూ ఏదో ఒక అంటువ్యాధి పట్టిపీడిస్తూనే వుంటుంది. మన దర్శకపుంగవులు ఆ అంటువ్యాధిని గొర్రెదాటులా ప్రతిచిత్రానికి వ్యాపింపచేస్తూ వుంటారు.

కొంతకాలం దొంగదొంట బానపద కథలు మనచిత్రాలనుఅంటిపెట్టుకున్నాయి. ఇంతకాలం క్రైమ్, సెక్సు ఎక్కువగా హుక్కు వీర్పరచుకున్నాయి. ఇప్పుడు డ్యూయట్లకో నాయకీనాయకుల పరుగులు, ఫైటింగులు చుట్టుముట్టేశాయి.

ఈ అంటువ్యాధిని జగపతి ఆర్టుపిక్చర్స్ ''బంగారుబాబు'' చిత్రానికికూడా పూర్తిగా సంక్రమింపజేశాడు దర్శకనిర్మాత రాజేంద్రప్రసాద్. సర్వసాధారణమయిన ప్రేమకథ, హీరో హీరోయినులు అవువెంట అబోతులా పరుగులుతియ్యటం, వందలు బురదలో దొర్లాడినట్టు పచ్చిక మీద పొర్లాడటం, ముష్టియుద్ధాలు, కథతో అతకని హాస్యం, అనవసరమైన పాత్రలు, అసహజమైన సన్నివేశాలు, యీ పరికిమాలిన వాతావరణానికి అతీతంకాలేకపోయింది ''బంగారుబాబు'' చిత్రం. మన మామూలు తెలుగుదర్శకులను అధిగమించ లేకపోయాడు, దర్శకుడు రాజేంద్రప్రసాద్. తెలుగుసినిమా కళామతల్లి దౌర్భాగ్యం పెరుగుతూవుందేకాని ఆమె గర్భశోకం తరగటంలేదు.

తెలుగు, అరవం, హిందీ చిత్రాల్లో నటిస్తూ తారాపథం అందుకున్న వాణి (వాణిశ్రీ) అనే సినిమాతారను, ఆమెకు బాడీగార్డుగావున్న తన బావ (నాగభూషణం) బలవంతంగా వివాహం చేసుకో ప్రయత్నిస్తాడు. ఒకరాత్రి రైల్లో అవుడ్డోర్ షూటింగుకు వెళ్తుంటే యీ విషయంవిన్న వాణి ఆ అర్ధరాత్రిలో ఎవ్వరికీ చెప్పకుండా ఒకస్టేషన్‌లో దిగేస్తుంది. వర్షం వస్తూ వుండటంతో నేరుగా స్టేషనుమాస్టరు బుచ్చిబాబు (నాగేశ్వరరావు) యింటికి వస్తుంది. సినిమాల్లో యువతీయువకులు కల్సుకుంటే ప్రేమించటం తప్ప మరో ప్రయోజనం వారికి కనుపించదు కాబట్టి వీరిద్దరుగూడా గాఢంగా ప్రేమించుకుంటారు. మొదట సినిమాతారనని చెప్పదు వాణి. అక్కడ ఎవ్వరూగూడా ఆమెను సినిమాతారగా గుర్తించలేరు! నిదానంగా నిజం తెలుసు

గిద్దలూరు గోపాలరావు

కున్న బుచ్చిబాబు ఆమెను తూలనాడి తరిమేస్తాడు. కాని మనస్సు ఆమెమీద నిలవ డంతో వుద్యోగంలో సెలవలేక రాజీనామా యిచ్చి, రాజీనామా అంగీకరించకముందే సెలవైనా పెట్టకుండా వెళ్ళిపోతాడు. అంధురాలైన తన చెల్లెలు (జయంతి) కళ్ళు బాగుచేయించేందుకు బస్తీ చేరతాడు. అక్కడ నిరుద్యోగై, రిక్షా తొక్కుతాడు. రెండువేలు గడించి, ఆపరేషన్ చేయించి చెల్లెలు చూపులు తెప్పిస్తాడు. ఆ డాక్టరు (జగ్గయ్య) వాణిశ్రీ అన్న. అందువల్ల అందరూ కలుసుకుంటారు. ఒకరి చెల్లెల్ని ఒకరు చేసుకుంటారు.

కథ చాలా లోపభూయిష్ఠంగా వుంది. వాణి బావ పాత్రవల్లే కథకు పెద్దలోపం కలిగింది. ఈబావ, వాణి బాడీగార్డు వాణి పనులన్నీ చూస్తుంటాడు. వాణి అండన బ్రతుకుతున్నాడు అతను. వాణిని వివాహమాడాలన్న పెద్దతలంపు కలిగున్నాడు. వాణి పేరు ప్రఖ్యాతులు గల సినిమాతార. తనను తను అలరించి అనురాగంతో అదరించే అన్నయ్య డాక్టరు హోదాలో వున్నాడు. ఇంత బలమైన అనుకూల వాతావరణంవున్నా, పెద్ద మనస్కురాలై తనను వేధిస్తున్న బావను యింటినుండి వెళ్ళగొట్టలేక వాణి అసహాయురాలిలా అర్ధరాత్రి పారిపోవటంలో అర్థం కనుపించటంలేదు. బావ కుతంత్రం తెలుసుకున్న తర్వాతగూడా చిత్రం చివరవరకు అతన్నే వాణి బాడీగార్డుగా వుంచుకోవటం అతను పెట్టమన్న కాగితాలమీద సంతకాలు పెట్టటం మరీ అర్ధరహితంగా వుంది. పనికిమాలిన యీ బావ పాత్ర ఆధారంతో మలుపుతిరిగిన కథ వరలా ఆ పాత్రనే అనుసరించటంతో కథాగమనం అస్తవ్యస్తంగా తయారైంది.

అర్ధరాత్రి హోరువర్షంలో పారిపోయేందుకు రైలు దిగినవాణి తెల్లవారేవరకు స్టేషనులో వెయిటింగు రూములోగాని వరండాలోగాని తలదాచుకోవడం సబబు. లేదా ఆశ్రయంకోసం డ్యూటీలోవున్న అసిస్టెంటు స్టేషనుమాస్టరును అర్థించడం సహజం. అలాకాకుండా నేరగావచ్చి ముక్కూముఖం తెలియని పెద్దస్టేషను మాస్టరు బుచ్చిబాబు ఇంటితలుపు తట్టడం కృత్రిమంగావుంది. అతని యింట్లో కాలు పెట్టిన వాణి అక్కడే మకాం పెట్టాలనుకోవడం వింతగావుంది. వాణి తన ఇంటికి వచ్చి, బుచ్చిబాబును ప్రేమించాను పెళ్లి చేసుకుంటానంటె తన మాట ఆదరించే

—తరువాత 7 వ పేజీలో

అభ్యుదయ రైతుసంఘం - నెల్లూరు

అతి ముఖ్యసమావేశం

తే 26-3-73 ది నెల్లూరు టవున్‌హాలులో

విద్యుచ్ఛక్తికొరత తీవ్రంగా ఏర్పడింది. సరఫరా అస్తవ్యస్తంగా వుంది. కరెంటును నమ్ముకొని సాగుచేసే వీలులేకుండాపోయింది.

ఎరువుల సరుకుసంగతి చెప్పనక్కరలేదు. బ్లాక్‌మార్కెట్‌లో తప్ప సక్రమ ధరకు చాలినంతగా దొరకడంలేదు. డీజిల్ ఆయిల్ కొరతవల్ల ట్రాక్టర్లు నిలిచిపోయాయి. క్రూడ్ ఆయిల్ లభ్యంకానందువల్ల ఆయిల్ ఇంజన్లు మూలబడ్డాయి.

ఈ విషమపరిస్థితులన గూర్చి చర్చించి, అవసరమైతే ప్రభుత్వందృష్టికి రావలసినంతపోవుటకు, తగినంతగా ఆందోళన చేయుటకు నిర్ణయించుకోవలసివుంది.

26-3-73 తేది సోమవారం సా॥ 4 గంటలకు నెల్లూరు టవున్‌హాలులో రైతులసమావేశం ఏర్పాటుచేయబడినది. ప్రతిరైతూ పాల్గొనవలసిందిగా ప్రార్థన.

—కార్యదర్శి,

జిల్లా అభ్యుదయ రైతుసంఘం - నెల్లూరు.

ప్రశ్నోత్తరావళి

బి. దయాకరరెడ్డి — బుచ్చి

రాజేంద్రప్రసాద్ 'దసరాబుల్లోడు'లో శివాజీగణేశన్ నటిస్తాడటగదా; అక్కినేని లాగా పరుగులెత్తి, గంతులువేయగలడా?

★ 'దసరాబుల్లోడు' రాజేంద్రప్రసాద్ తీయడంలేదు. ఆయన శివాజీతో 'మానవుడు-దానవుడు' తీస్తున్నాడు.

పి. వెంకటేశ్వరరావు — కోనసముద్రం

తెలుగు పౌరాణిక చిత్రాలకు సాంఘిక చిత్రాలకు లేదా కనిపించకపోవడానికి కారణం?

★ ఎందుకు లేదాలేదు? డ్రస్సుల్లో, సెట్సులో కనిపించడంలేదా?

ఎస్. ప్రభాకర్ — నెల్లూరు

ఈ మధ్య మన సినిమాల్లో 'ఆడదాని జీవితం అరిటాకువంటిది' అంటూ బోరు కొట్టిస్తున్నారు మన దర్శకులకు, రచయితలకు ఆ డైలాగ్‌మీద అంత మోజెందుకు?

★ ఇందిరాగాంధికి వచ్చినవికూడా ఆడవాళ్ళ ఓట్లేకదా! అవి రాబట్టుకోగలిగితే విజయం అదే! ఇదే సూత్రం నిర్మాతలదికూడా!

ఆర్. రామచంద్రరావు — నెల్లూరు

కృష్ణ సినిమాల్లో అభివృద్ధికి రావడానికి కారణం కులాభిమానమా, నటనానైపుణ్యమా?

★ అతని అదృష్టానికి వక్రుదల తోడ్పడింది.

మగ్‌బూల్ — నెల్లూరు

జమున యికపై నాగేశ్వరరావుతో నటించను అని వ్రాసింది. వీరిద్దరి మధ్య ఏమైనా ఘర్షణవచ్చిందా? లేక నిర్మాతలే వారికా అవకాశం కల్పించడంలేదా?

★ నాగేశ్వరరావుకు జమునతో అవసరముంటే నిర్మాతలు తప్పక బుక్ చేస్తారు.

డి. వెంకటదాసు — నెల్లూరు

హాస్యనటుల్లో రేలంగి, రాజబాబుల్లో ఎవరు బాగా నటించగలరు?

★ 'నాకన్నా గొప్పనటుడు రేలంగి' అని రాజబాబే అంటాడు.

ప్రశ్నలను...

పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి

కొలను బ్రహ్మానందరావు,
7–నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్,మద్రాసు–17.

ఆర్. సత్యగోపాల్ — నెల్లూరు

తెలుగు నటీనటసమాఖ్య గుమ్మడి అధ్యక్షతన సమావేశమై ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి సంపూర్ణసహకారం ప్రకటించారు. మరి మీరుకూడా ఉద్యమానికి ఏదోపాదమిస్తున్నారా?

★ నన్నుకూడా అలాగే గోడమీద పిల్లివాటంగా ఒకస్టేట్‌మెంటు ఇవ్వమంటారా?

పి. వి. రమణయ్య — బుర్హాన్‌పూర్ (ఎం. పి.)

జితేంద్ర, హేమమాలిని నటించిన 'జాయిహాతో ఐసా' ఏదైనా తెలుగు చిత్రం ఆధారమా?

★ తెలుగుచిత్రంకాదు.

ఐ. టి. రామారావు — కావలి

నాగేశ్వరరావు నిర్మాతలు ఎంతసేపూ ఆత్రేయకట్టా తిరక్కపోతే ఎస్. ఆర్. నందిని ప్రోత్సహించరాదా?

★ నంది మంచి రచయితే. కాని ఆత్రేయతో పోలిస్తే ఎట్లా?

సిహెచ్. శేషమని — కావలి

'బాలభారతము'లో భీముడు, దుర్యోధనుడు పాత్రలు ధరించినవారెవ్వరు?

★ కొత్తపిల్లలతో చిత్రాల్ని తీసేటప్పుడు ఫలానాపాత్రను ఫలానా నటుడు ధరించారం తెలిసేట్టుగా పాత్రలు–పాత్రధారులు అని టైటిల్స్‌లో వేయటం మంచిదని మీ ప్రశ్నవల్ల నిర్మాతలు గ్రహించాలి.

ఎం. డి. ఖాదర్‌హుస్సేన్ — కావలి

ఎ. వి. ఎం. వారు నిర్మిస్తున్న 'పుట్టినిల్లా-మెట్టినిల్లా' కుతమిళచిత్రం 'పుగుంద వీడు' ఆధారమా? ఈ చిత్రంలో నేటి యువ హీరోలిద్దరూ నటిస్తున్నారని విన్నాను. అది సంభవమా?

★ అవును. యువ హీరోలిద్దరూ నటిస్తున్నారు. అసంభవమేంకాదు.

ఎ. ఎస్. ప్రభ — రోసనూరు

'జీవనతరంగాలు'లో నిర్మాత డి. రామానాయుడు డి. ఎస్. పి. గా నటిస్తున్నాడా?

★ రామానాయుడు తీసిన ఏచిత్రంలో ఆయన నటించలేదు?

వి. రామచంద్రరావు — నెల్లూరు

'అణ్ణనిబ్బొంగాం'లో నాటకం రిహార్సల్సులో హాస్యంప్రయుడుగా నటించింది

—తరువాత 7 వ పేజీలో

పల్లెలు : ఉద్యమ వార్తలు

సైదాపురం దొంగసారాయి

రాపూరు తాలూకా సంగనపల్లి నుండి మద్రాసుకు 1 తేది రాత్రి దొంగతనంగా 615 లీటర్ల నాటుసారాయిని రవాణా చేస్తుండిన ఎ. పి. ఎ. 4474 లారీని సైదాపురం ఎస్. ఐ. శ్రీ బి. వాసుదేవరెడ్డి పట్టుకొన్నాడు. ఆ సారాయి ఖరీదు 6 వేలు వుంటుందట. 9 క్యాన్లలో, 3 డ్రమ్ముల్లో వుండిందట. లారీడ్రయివరు కర్ణ లింగబాబు, సారాయి సొంతదారుడు నర్సింహారెడ్డిని అరెస్టుచేసి, వెంకటగిరి మేజిస్ట్రేట్ కోర్టుకో హాజరు పరచారు.

ఈ చీకటి వ్యాపారాన్ని వెలుగులోకి రానివ్వకుండా చేయాలని కొందరు తావత్రయపడ్డా, ఎస్. ఐ వాసుదేవరెడ్డి దగ్గర ఆ పప్పులు వుడకలేదట. నూటికొక్కరుండారు యిట్లాంటి నిజాయితీ పరులైన ఆఫీసర్లు.

ఉదయగిరి, వింజమూర్లకు బుచ్చిరైతుల సహాయం

ఉదయగిరి, వింజమూరు సమితుల్లోని 275 మంది ఎన్జీవోలు, వాల్గ్ తరగతి ఉద్యోగులకు బుచ్చి సమితిరాజు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి 6 తేది తలా 30 కె. జి. ల బియ్యం పంపిణీ చేశాడు. ఎన్జీవోలకు యింతగాను, నాల్గవ తరగతి ఉద్యోగులకు ఉచితంగాను యివ్వడం జరిగింది.

బుచ్చి, అన్నారెడ్డిపాలెం, మన్నారుపురం, సిద్ధిపురం, వెంగారెడ్డిపాలెం, పన్యపాలెం పల్లాప్రోలు గ్రామాల్లో శ్రీ బాలకృష్ణారెడ్డి, శ్రీ నెల్లూరు దశరథరామరెడ్డి రైతులను కలసుకొని, ధాన్యాన్ని సేకరించడంలో ప్రశంసనీయమైన కృషిచేశారు. పంచాయితీ సమితి కార్యకర్తలు శ్రీ గుడారు రాధాకృష్ణారెడ్డి, శ్రీ పి. హరిగోపాలరెడ్డి నగ్రాలు యింటింటికి తిరిగి ధాన్యం సేకరించారు.

ఉదయగిరి, వింజమూరు గ్రామాల్లో జరిపిన పంపిణీ కార్యక్రమ సమావేశాల్లో శ్రీ బాలకృష్ణారెడ్డి, సర్పంచులు శ్రీ అబ్దుల్ ఖాదర్, శ్రీ గణపం రామారామరెడ్డి, శ్రీ మాదాల తిమ్మయ్య, ఎన్జీవోలు శ్రీ నారాయణరెడ్డి, శ్రీ కృష్ణమూర్తి, శ్రీ రామమూర్తి, శ్రీ పద్మనాభయ్య, శ్రీ మల్లికార్జునరావు తదితరులు ప్రసంగించారు. ఆ సమితుల వుద్యోగులు బుచ్చి సహాయాన్ని కృతజ్ఞతతో స్వీకరించారు.

వెంకటగిరి రైతుల సహాయం

వెంకటగిరి ఎన్. జి. ఓ. లకు సహాయం అందివ్వడంలో ఒక కొత్తపద్ధతిని అనుసరించినట్లున్నారు. ఆ టీవల వెంకటగిరి తాలూకా రైతులకు 1200 యూరియా బస్తాలు కేటాయించబడ్డాయి. సమ్మె చేస్తున్న ఎన్జీవోలకు విరాళం యివ్వడానికి గాను ఒక్కొక్క బస్తామీద ఐదేసిరూపాయలు రైతులనుంచి రాబట్టారు ఆ విధంగా రైతుల నుంచి ఆరువేలు వసూలైంది. అతే యీ మొత్తంలో కొంతభాగమే తమకు ముట్టిందని ఎన్జీవోల సమ్మె కార్యవర్గంవారు అంటున్నారు. మిగతాది యేమైంది?

ఆత్మకూరు ఘర్షణ

చిన్నసంఘటన మర్షణకు దారితీసింది; చిలికిచిలికి గాలివానయ్యింది. 14 తేది ఉదయం ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల ముందు పికెటింగ్ చేయడానికి శ్రీ చేజర్ల చెంచురెడ్డి నాయకత్వంలో దాదాపు 200 మంది వెళ్ళారు. టీచర్లందరూ బయటికి రావడానికి ఒప్పుకున్నారటకాని శ్రీమతి ఎం. రమణమ్మ అనే ఉపాధ్యాయిని మాత్రం అంగీకరించలేదట. ఈ లోగా ప్రత్యేకవాదులు, సమైక్యతావాదులు, వారి వెనుక సి. ఆర్. పి. చేరిపోయారు. ఆత్మకూరు సర్పంచ్ శ్రీ యానాదిరెడ్డికూడా అక్కడికి చేరాడు. వాగ్వివాదాలు జరిగాయి. పోలీసువాళ్లు 14 మంది బాలికలతోసహా 150 మందిని రౌడీలట్టుగా లారీయెక్కించి స్టేషనుకు తీసుకెళ్ళారు. అరెస్టయినవారిలో చేజర్ల చెంచురెడ్డి తోట శేషయ్య వగైరాలున్నారు. అందర్నీ మధ్యాహ్నం వదిలేశారు.

! ! !

ఆత్మకూరు సర్పంచ్ శ్రీ యానాదిరెడ్డి సమైక్యతావాది; ఆయన కుమార్తె శ్రీమతి శారద ప్రత్యేకవాది! 1 తేది ఆత్మకూరు మహిళలు జరిపిన బహిరంగసభలో, తన తండ్రి 'అనంవారి అశకొమ్మ' అంటూ దలిపేసి దీ తనయ! ఔరా కాలమహిమ! ఆ సభలో కుమారినులు బి. రాజేశ్వరి, బి. భువన, బి. నిర్మల గిరిజ, శ్రీమతి బి. సుబ్బమ్మ ప్రసంగించారు. ఆడవాళ్ళకు 'ఆంధ్రసేన'కూడా ఏర్పడింది

12 తేది లక్ష్మణరావుపల్లె ఎలిమెంటరీ స్కూలు ముందు పికెటింగ్ చేసి, 19 మంది 'ఆంధ్రసేన' విద్యార్థినులు అరెస్టయ్యారు.

ఆ మధ్యాహ్నమే ఆత్మకూరు గోడౌను బిల్డింగ్స్‌లో డాక్టరు సుందరరామరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గొట్టుచెన్నన్న ప్రసంగించారు. విశ్వనాథం మూడేండ్లుబాట్లో మరత్నగమగిలచగా, లచ్చన్న విజృంభించి సదీర్ఘంగా వుపన్యసించాడు బాగా వుక్కబోస్తున్నా జనం ఓపిగ్గా వుపన్యాసాలు వింటూ కూర్చొన్నారు.

కావలి ప్లీడరుగుమాస్తాలు

కావలి ప్లీడరుగుమాస్తాల సంఘం వారు 73 74 సంవత్సరానికి శ్రీ త్వారకల హనుమంతరావును అధ్యక్షుడుగా, శ్రీ దాకారపు సుబ్బారావును ఉపాధ్యక్షుడుగా, శ్రీ జె. వి. రత్నంను కార్యదర్శిగా, శ్రీ ఎ. శ్రీనివాసులు, శ్రీ సి రామగోపాలరెడ్డిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

కావలి పూలమాల

మూడేళ్ల క్రితం కావలి నగరంలో శ్రీ తెన్నేటి విశ్వనాధంకు వేసిన పూలమాలను వేలం వేయగా ఆంధ్రాపరిరక్షణ సమితి వారు కొన్నారని గాని, అది నిజంకాదు, కొన్నది మేము అని 'మిత్రమండలి' వారు తెలియచేస్తున్నారు

ముంగమూరు సమైక్యత

కావలి తాలూకా ముంగమూరు పంచాయితీ సర్వసభ్య సమావేశం సర్పంచ్ శ్రీ కె. వి. రమణారెడ్డి అధ్యక్షతన జరిగి సమైక్యతను బలపరుస్తూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసింది. పల్లెల్లో రైతులకు ప్రత్యేకాంధ్ర రాష్ట్రం వల్ల ఒరగబోయేదేమీ లేదని, అందువల్ల గ్రామప్రజలు అందోళనం పట్ల వ్యతిరేకత కల్గివున్నారని ఆ పంచాయితీ సమావేశం అభిప్రాయపడింది.

చిత్రసమీక్ష

(6వ పేజీకొరవ)

అన్నయ్య తన వివాహం చెయ్యలేకపోయి చేవాడుగా? అలాగే తన బావ రాజీతో వచ్చి బలవంతంగా యీడ్చుకుపోయేసరకు వాణి బుచ్చిబాబుని ట్లోవుందట అసహజమనిపిస్తుంది. ఎన్నిఅండీ ఏ ఆధారమూ, స్వేచ్ఛాలేని ఒక అసహాయురాలిగా వాణి పాత్రను చిత్రి చివరవరకు అలాగే నడిపించటంతో ఆ పాత్రకు తీరని హెలితి కలిగింది.

వాణి దూరంకావటంతో మనసు స్థిమితంతప్పిన బుచ్చిబాబు స్టేషనుమాస్టరు ఉద్యోగానికి రాజీనామా యిచ్చి రిక్షాతొక్కడ దావస్తున్నావుంది. మనసుకు స్థిమితం లేకపోతే కలకపెట్టుకోవచ్చు. స్థిమితం కుదిరిన తర్వాత ఆ స్టేషనుగాకపోతే వరో స్టేషనులో వుద్యోగం చెయ్యవచ్చు. మనసు స్థిమితంలేక స్టేషను మాస్టరు వుద్యోగం చెయ్యలేని బుచ్చిబాబు. తాను అసహ్యించుకునే వాణి వుంటే బస్తిలోనే రాత్రింబవళ్ళు రిక్షా ఎలా తొక్కగలిగాడో ఆశ్చర్యంగావుంది. పొలుసుగా, అసిస్టెంటు స్టేషనుమాస్టరు పెయింటు గుటగుటా తాగటం అతిశయోక్తి వుంది. హాస్యం పేరుతో ఒక పోరరు అసిస్టెంటు స్టేషనుమాస్టరు వంచె తొలగించే వెకిలి చేష్టచెయ్యడం అసహ్యంగావుంది. అలాగే రిక్షా వెనక్కి ఒరిగిపోయి అందులో కూర్చున్నవారు వెల్లకితావడ అవస్థపడుతుంటె రిక్షావాలా రిక్షామీదే కూర్చొని అరటిపళ్ళు తింటూవున్నట్లు చూపడం పరమ అసహ్యంగా వుంది. ఇలాంటి అపహాస్యాలు, అర్థరహితాలు, అసభ్యాలు అపహాస్యాలు చిత్రంలో ఎక్కువగా కనుపిస్తాయి.

చిత్రంలో అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు బాగున్నాయి బుచ్చిబాబు తన చెల్లెలి వివాహం కోసం డబ్బు తీసుకపోయి నప్పుడు తాను ఒక కళ్ళులేని అమ్మాయిని వివాహమాడితే కళ్ళులేని తన చెల్లెలి వివాహం జరుగుతుందని బుచ్చిబాబుకు తన తండ్రి చెప్పి ఒప్పించ దలచిన సన్నివేశం మెచ్చుకోతగింది. అలాగే బుచ్చిబాబు చెల్లెలుకు వాణివివాహాక్రిందిన టీకను అమె తిరిగి వాణికి యిచ్చి సన్నివేశంకుడా మరువరానిది. ఆరెండూ చక్కని సాను భూతిని ప్రతిఫలింపజేసే చక్కని సన్నివేశాలు.

నాగేశ్వరరావు, వాణిశ్రీలు తమ పాత్రలకు న్యాయంచేకూర్చారు వీరయ్యా వడిలోవున్న నాగేశ్వరరావు యిటీవలి తనచిత్రాలలోకంటే ఎంతోఎక్కువ హుషారుగా కదలికలుచూపి తన నరాలబలం సన్నగిల్లలేదని నిరూపించుకున్నాడు. అతనితో పోటీగా పడుచుపిల్ల వాణిశ్రీ జోరుగా కదులుతూ తొక్కిపిక్కిలం ప్రదర్శించుకుంది. నాగేశ్వరరావు యిదవరకు తన నటనాశక్తితో కొన్నిపాత్రల్లో రాణించి అమరంగా జీవించాడు. అన్నిపాత్రలు అతని నటనాప్రతిభతో శాశ్వతమైన రూపురేఖలు దిద్దుకొని సజీవంగా నిలిచాయి. అలాంటినటనాప్రాభవము యీనాడు కేవలం చిందులు తొక్కుతూ, నరాలబలము, ముష్టియుద్ధాలు చేస్తూ కండరాలబలము నిరూపణకే అంకితంకావడం శోచనీయం.

ప్రాముఖ్యతలేని పాత్రలకు గుమ్మడి, రంగారావు జగ్గయ్య, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు సూర్యకాంతం, రమాప్రభల్లాంటి ప్రముఖతారలను ఎన్నుకోవటంలో దర్శకనిర్మాత రాజేంద్రప్రసాద్ "స్టార్‌వాల్యూ"మోజును చాటుకున్నాడు.

రచన ఆత్రేయను గర్తుచెప్పుకోదగ్గలేకపోయింది, అలాగే సంగీతం మహాదేవన్ను జ్ఞప్తికితేలేకపోయింది. "అన్నయ్యలాంటి అన్నయ్య", "చెంగావీరంగవిచ్చిన్నది" అన్నపాటలు ఫర్వాలేదు. సినిమాతారయిటిసెట్టు ఘనంగావుంది. అవుట్‌డోర్ రంగాల్లో ప్రకృతిదృశ్యాలు కన్నులపండువుగా వున్నాయి. ఫోటోగ్రఫీలో వెంకటరత్నం ప్రత్యేకత కనపరచాడు.

నాగేశ్వరరావు, వాణిశ్రీల వాయువేగ పరుగులు, యుగళగీతాలతో పల్టీలుగేలా చిందులు, వివిధ రంగుల్లో రాలిన మొగ్గలు, అనుగడుగునా అతిరేకాలు, ముష్టియుద్ధాలు ఆశించి, ఆనందించి పరవశించే వారిని "బంగారుబాబు" చిత్రం బంగారంలా ఆకర్షిస్తుంది.

రైతు లోకం

పసుపు సేద్యము— కొన్ని సూచనలు

1970 వ సంవత్సరములో మనదేశము సుగంధద్రవ్యముల ఎగుమతి ద్వారా 39 కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యమును సంపాదించగలిగింది. ఈ మొత్తములో 40 శాతము మిరియాల ద్వారాను, 29 శాతము ఏలకుల ద్వారాను, 10 శాతము పసుపు ద్వారాను, 7 శాతము అల్లము ద్వారాను, 3 శాతము మిరపకాయల ద్వారాను విదేశీ మారకద్రవ్యము లభించింది

వీటి ఉత్పత్తిని పెంచుటకై భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు (ఐ. సి. ఎ. ఆర్) అనేక పరిశోధనా పథకములను అమలుపరచుచున్నది వీటిలో 1970 అక్టోబరు 1 తేదీన ప్రారంభించబడిన అఖిల భారత సమన్వయీకృత పథకము ముఖ్యమైనది. ఈ పథకము ద్వారా సుగంధద్రవ్యముల ఉత్పత్తివిషయములో మనదేశము ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారమార్గములు కనిపెట్టుటకుగాను తీవ్రమైన కృషిజరుగుచున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి చేయబడుచున్న సుగంధద్రవ్యములలో పసుపు ముఖ్యమైన స్థానము వహించుచున్నది.

పసుపు ఉష్ణమండల ప్రాంతములో పండించబడే పంట అది సముద్రమట్టమునుండి 1200 మీటర్ల ఎత్తువరకూ, సాధారణ వర్షపాతమువున్న ప్రాంతములలో పండించబడుచున్నది. ప్రపంచములో పసుపుపంటను పండించే దేశములలో మనదేశముకూడా ప్రముఖస్థానము వహించుచున్నది. మనదేశములో సాలీనా 1లక్ష 40వేల టన్నుల పసుపు ఉత్పత్తి చేయబడుచున్నది.

మనదేశపు పసుపు రకాలలో దుగ్గిరాల, టేకూర్‌పేట కస్తూరి, పసుపు, సాముపసుపు, అర్మూర్ రకాలు ముఖ్యమైనవి.

ఆంధ్రప్రదేశ్‌లోని దుగ్గిరాల, అంకరాజుపేట పసుపు పరిశోధనా కేంద్రములలో జరిపిన పరిశోధనల ఫలితముగా సి ఎల్ ఎల్ 324, 325, 326, 327 అనే నాలుగు ప్రశస్తమైన రకాలు ఎన్నుకోబడినాయి అవి ఎక్కువ వ్యవధిలో చేతికి వచ్చే రకాలు.

ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా పండించబడే దుగ్గిరాల, మైదుకూరు, టేకూరుపేట రకాలు 9 నెలలలోను, కేశరకం 8నెలలలోను కస్తూరిరకం 7 నెలలలోను సిద్ధమౌతాయి.

అల్లపువంటలవలెనే పసుపు పంటకుకూడ ఎరువులు ఎక్కువగావేయాలి. నేలను తయారుచేయునప్పుడు సాధారణముగా హెక్టారుకు 40 నుండి 50 టన్నుల పశువుల పెంటవేసి కలియదున్నుతారు. హెక్టారుకు 60 నుండి 100 కి గ్రా. నత్రజనిని, 60 నుండి 100 కి.గ్రా. భాస్వరమ్మును, 120 నుండి 200కి.గ్రా. పొటాషునువుచ్చే రసాయనిక ఎరువులను ఒకేపర్యాయము గాక, విడివిడి మోతాదులలో వేయాలి హెక్టారుకు 12.5 మెట్రిక్‌టన్నుల పంటను పచ్చిఆకులను రెండుపర్యాయములు నేలపై కప్పాలి.

పసుపుమొక్కలకు పెట్టేతెగుళ్లలో ఆకుమచ్చతెగులు, కొమ్మకుళ్ళుతెగులు ముఖ్యమైనవి 1 శాతము బోర్డోమిశ్రమమును చల్లుటద్వారా ఆకుమచ్చతెగులును, ఆకులపచ్చై ఇతర తెగుళ్ళను నివారించవచ్చును. 0.2 శాతము సెరసాన్ మిశ్రమముతో పంటని తడియునట్లు చేయుట వలన కొమ్మకుళ్ళు తెగులను అరికట్ట వచ్చును.

పసుపుమొక్కలకు పెట్టే చీడలలో మొవ్వతొలుచుపురుగు, ఆకుముడతపురుగు, కొమ్మపొలుసుపురుగు ముఖ్యమైనవి. గొంగళిపురుగులు, ఆకులపురుగులుకూడా పసుపుమొక్కలపై దాడి చేస్తాయి.

0.05 శాతము డిమెక్రాను పిచికారీ చేయుటద్వారా మొవ్వతొలుచు పురుగును అరికట్టవచ్చును. ఆకులపై దాడి చేసే ఇతర చీడపురుగులను 0.025 శాతము పేరాథియాను పిచికారీచేయుటద్వారా అరికట్టవచ్చును.

చిత్రజగత్

(6వ పేజీ కొరవ)

ఒకనారి.వందతుపాకులు

చిత్రానికి పేరుపెట్టటంలో నిర్మాత వై వి. రావు సమర్థుడు. ఆయన లోగడ 'తోటలోపిల్ల - కోటలోరాణి' అని పేరుపెడితే 'యిదేమిటి!' అన్నవారులేకపోలేదు. కాని రానురాను ఆపేరే బహుళ ప్రచారంలోకి వచ్చింది.

ఈసారి తీస్తున్న చిత్రానికి 'ఒకనారి—వందతుపాకులు' అని నామకరణంచేశారు. ఇది కేవలం 'డిష్యుండిష్యుం' చిత్రంకాదు. ఈనాటి ఆంధ్రదేశ పరిస్థితులకు అనుగుణంగా మలచబడ్డ కథాబలంకలది. పరరాష్ట్ర దురాక్రమణ, ప్రతిఘటనకు ఉద్దేశించబడిన మనసేనావాహినిని సొంత ప్రజలను అమానుషంగా తుపాకులకు ఎరచేయడం అన్యాయం. పవిత్రాశయసిద్ధికి పోరాడేవారిని తుపాకులు అడ్డగించలేవు. అల్పులు దమననీతితో ఉద్యమాలను అణచివేయాలనుకోవడం వృథాప్రయాస. ఎటువంటిత్యాగాలకైనా తెలుగువారు వెనుదీయరని నిరూపించే దేశభక్తి ప్రబోధాత్మక చిత్రంలో విజయలలిత వీరనారిగా నటించింది. దర్శకుడు కె. వి. యస్. కుటుంబరావు.

ప్రశ్నోత్తరావలి

(6 వ పేజీకొరవ)

మాధవపెద్దిగారేనా? ఆ చిత్రంలో రెండు మూడుసార్లు పోస్టుమాన్‌గా కనిపించింది పద్మనాభం కుమారుడు మురళియేనా?

★ అవును. పోస్టుమాన్ పద్మనాభం కుమారుడు కాదు.

ఎం. సత్యానందం నాయుడుపేట

'తెలుగుతల్లికి జై! ఇంటిలోన అరమరికలుంటే యిల్లెక్కిచాటాలా? కంటిలోనలకలు తీయాలంటే కనుగుడ్డు పెరికివెయ్యాలా? పాలుపొంగు మన తెలుగుగడ్డను పగులగొట్టవద్దు. నలుగురిలో నిలాతిపేరు నవ్వులపాలు చెయ్యొద్దు—అని జాతీయ సమైక్యతను ప్రబోధించే ప్రగతిచిత్రం'—అంటూ ప్రకటనలు ఎన్. టి. రామారావు దర్శకత్వం వహించిన 'తల్లా పెళ్ళామా' చిత్రం ప్రకటనలోనిది. అతే ఆయనే యిప్పుడు వేర్పాటువాది అయ్యాడు; తెలుగుగడ్డను పగులగొట్టాలంటున్నాడు. అలాంటివాళ్లనేమనాలో ఒక్కమాటలో చెప్పండి?

★ అవకాశవాదులు.

భావనావేదిక

(2వ పేజీ కొరవ)

చదులకు మన్ననున్న బీరిని యింకా వెదల్చ లేయడానికి వనిన వన్నాగం ఆందోళనకారులను వాళ్ళ నాయకుల మీదకే వుసిగొల్పడానికి [illegible] వేముల పల్లి శ్రీ [illegible] గారి కుట్ర మంత్రి అనవసరించిన రాజకీయ సూత్రం. ప్రత్యేక వాదులమంటూ [illegible] పెట్టుకుంటూ అవాళ ఆందర వైమంది కమ్యూనిస్టులు చేసిన 'ఘెరావో'లాటి ముదరగా రరించబడిన దుష్టమైన ప్రణాళికఫలితం వాళ్ళను మన్నది ఎంత విజయవంతంగా సాధించ గలిగారో కాకినాడ సభలో జరిగిన గందరగోళం, కాంగ్రెసువాళ్ళ అకస్మాత్తుగా [illegible] వెన్నూను [illegible] మార్పులను గమనిస్తే తెలుస్తుంది. హైదరాబాదు మీదిన స్థానిక శాసనసభ్యుల చేతగాని, కేంద్రమంత్రి కె. యస్. రావు చేత గాని రాజీనామా చేయించడానికి పూనుకోనని విజయవాడ 'ఆందోళనకారులు' నత్రీరెడ్డి పి. వి. కె. రావులమీద మాత్రమే ఎగబడటంచూస్తే ఈ విషయం అర్థంకావడం లేదా?

రాజీనామా వ్రాసి ఇవ్వడానికి నత్రీరెడ్డి అవాళ గంటసేపు తటపటాయించడం రాజీనామాకు భయపడికాదు. కాని రాజీనామా కోడానికివచ్చినవ్యక్తులు, వాళ్ళచే సృష్టి చబడిన వాతావరణాన్ని యిష్ట పడకపూర్తేమే ప్రత్యక్ష సాక్షియైన మితుడి కథనం ప్రకారం అవాళ్ళిస వులో నిజమైన ప్రత్యేకవాదులే వుండుంటే, నత్రీరెడ్డి మరు నిమిషంలో నే హృదయపూర్వకంగా రాజీనామా వ్రాసిచ్చుండేవాడు. వచ్చిన అగుంపు దోరణిచూస్తే ఒక్క నత్రీరెడ్డి రాజీనామా చేస్తేదాలు అనేట్టుండి నారట.

'ప్రత్యేక ఆంధ్ర' [illegible] వాదం వెలిసి కొద్ది తర్వాత, నత్రీరెడ్డి తదితరులు తమ [illegible] విడిపోయిన తర్వాత, పూర్తిగా మరుగునపడిపోకుండా కాపాడుకోడానికి లచ్చన్న ఉపయోగిస్తున్న ఆయుధం ఈ రాజీనామాలకంటు. మూడునెలలగా రాజీనామాలకు పయుజ్ఞపిలేం లచ్చన్నకు ఉన్నట్టుంది ఎలాజ్ఞప్తికిచ్చింది? సమైక్య వాదులకు కట్టుబెడ్తున్నామని తెలిసికూడా లచ్చన్న రాజీనామాల [illegible] నాదాన్ని విడవక పోవడంవల్ల తన చేతుల్తోతానే ఉద్యమాన్ని బలహీనపరుస్తున్నాడు. లచ్చన్న అంత నిస్వార్థంగా ప్రత్యేకాంధ్రకు కృషిచేసే వాడయితే, ప్రత్యేకాంధ్ర ఏర్పడిన తర్వాత ఎటువంటి పదవులూ ఆశించకుండా [illegible] తంగా ఆంధ్రప్రజకు సేవచేస్తాడేమో [illegible] గా హామీయివ్వమనండి!

శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా లివ్వాలని నత్రీరెడ్డి ఎవ్వడూ చెప్పలేదు. నెల్లూరు సభలో కూడా 'విద్యార్థులు శాసనసభ సభ్యులందరిచేత రాజీనామాలు చేయించడానికి పూనుకునేవనంటే మొదటి రాజీనామా నాదన్నారు' మా విద్యార్థుల లాంటి ఉద్యమాని కెవ్వరైనా పూను కున్నారా? "ఎంతమంది రాజీనామా చేసినా ముప్పైమంది శాసనసభ్యులుంటే చాలు శాసనసభ రద్దుకాకుండావుంటాదా కి. [illegible] వర్గాలనో యిచ్చి ద్వారే ఎన్నికలు జరిపే సూచనలు లేవు. మరట్లాంటప్పుడు ప్రత్యేకాంధ్ర నినాదంలో

కాసనసభ్యులుగా మా [illegible] కాలను మూగపోనిచ్చి [illegible] [illegible] నత్రీరెడ్డి ప్రశ్న. మరి దీనికి లచ్చన్న జవాబేమిటి?

పి.వి. ఢిల్లీయాత్రను లచ్చన్న, తెన్నేటిలు విమర్శించారు. అల్లాంటి వ్రతం చెప్పినప్పుడె రాష్ట్ర ప్రత్యేకాంధ్ర పి. వి. ఢిల్లీ మీద ఒత్తిడి తీవ్రమౌతుందేమో నన్నంత మాత్రాన వచ్చేస్తుందా? పి. వి. ఢిల్లీకి పోకుంటే నెల తరబడైనా ప్రత్యేకాంధ్ర వచ్చేంతవరకు ఉద్యోగులు విద్యార్థులు సమ్మెచేయాలనే లచ్చన్న, తెన్నేటిల అభిప్రాయమా? మరలాంటప్పుడు ఉద్యోగుల భవిష్యత్తుకు, విద్యార్థుల విద్యాసంవత్సరానికి వాళ్ళిద్దరూ పూర్తి బాధ్యత స్వీకరించగలరా? పి. వి. ఢిల్లీ రాక ఉద్యోగులు విద్యార్థులు సమ్మె విరమించడానికి వసవైన మార్గాన్ని చూపుతుందేమోనని అందరూ ఆశపడ్డారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని నత్రీరెడ్డి పి. వి. ఢిల్లీయాత్రను సమర్థించడం తప్పెలాఅవుతుంది? అలా గాని, ఆయన ప్లేటు ఫిరాయించి రాష్ట్ర సమైక్య పరిరక్షణకు పూనుకోలేదే!

కురుగొండ —అరణి ప్రభాకరరెడ్డి

'టైమ్'లో ప్రకటితమైన చిత్రం



'టైమ్' 5-2-73 సంచికలో జైఆంధ్ర ఉద్యమ వార్తతోపాటు ప్రకటితమైన విజయవాడ మహిళల ఊరేగింపు [illegible] 'టైమ్' దీనికి ఇంత ప్రాధాన్యమిచ్చి ప్రకటించటమంటే ప్రత్యేక రాష్ట్రోద్యమం ప్రపంచప్రజల దృష్టిలో పడిందన్నమాట.

ఇప్పటికైనా మించిపోలేదు!

తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ రాజమల్లులాంటి నాయకులు మొదటి నుండీ నిష్పక్షపాతదర్శకులుగా వుంటే రాష్ట్రంలో యింతటి దుస్థితి, రక్తపాతం, ఆస్తినష్టం జరిగివుండేదికాదు. రాజమల్లు సూచించిన విధంగా ప్రాంతీయ నాయకత్వాన్ని, ముల్కీ నిబంధనలను రద్దుచేసి, అందరికీ అమోదయోగ్యమైన వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నికచేసి, వెంటనే ప్రజాపరిపాలన ప్రారంభిస్తే యిప్పటికైనా మించిపోయింది లేదు. ఇదిరాగాంధి పి.వి.కి సహాయిచ్చినట్టు యిప్పటికైనా మిగతా నాయకులు ప్రజలను రెచ్చగొట్టక శాంతి [illegible] పాటిస్తే ఎంతో మేలుచేసినవారౌతారు.

కొరుటూరు —ఏ. శ్రీరాములు

మాటకచేరి

(3వ పేజీ కొరవ)

లాయర్లూ 'సమ్మె'లోకి దిగకతప్పలేదు. విద్యార్థులన్నాముందే లాయర్లు సమ్మె ఆరంభించకపోతే, లేక విద్యార్థులు విరమించిన తర్వాత ఒక్కసారిగానైనా లాయర్లు కోర్టుల బహిష్కరించడం జరిగితే అప్పుడది చిత్తశుద్ధితో చేసిన సమ్మె అవుతుంది. లేకపోతే దాన్ని 'ఎగతాళిసమ్మె'గా తీసుకోవల్సిందే; 'రామార్పణం' సమ్మెగా అనుకోవల్సిందే! నాలుగునెల్లనుండి చదువులు మానుకొని విద్యార్థులు, కష్టాలుపడుతూ ఎన్జీవోలు చేస్తున్న సమ్మెల సరసన ఈ లాయర్ల 'సమ్మెకాని సమ్మె'ను కూడాచేర్చి, 'ఈనాడు లాయర్లుకూడా వీధుల్లోకివచ్చారు; కోర్టులు బహిష్కరించారు; స్వాతంత్ర్యోద్యమం కూడా ఎరుగని బ్రహ్మాండమైన సమ్మెచేస్తున్నారు' అని మన ఉద్యమ నాయకులు ఉపన్యాసాలు దంచుతుంటే నవ్వులాటగా వుండక ఎట్లావుంటుంది. కోర్టులు బహిష్కరిస్తే లిమిటేషన్ దావాల కోసం ఎందుకు పరుగులెత్తాలో? వన్నులు కట్టకుంటే, షట్టిమునిగిపోదు, ఎగవేయండి- అని ప్రబోధించే నాయకులు లిమిటేషన్ దావాలకుమాత్రం ఎందుకు మినహాయింపు యివ్వాల్సొచ్చిందో? లాయర్లను కించపరచాలని కాదీమాట అంటున్నది వాస్తవాన్ని మసిబూసి మారేడుకాయ చేయడాన్ని అసహ్యించుకొంటున్నాడీ కాలమిస్టు!

అగాడక అటుంచి అసలు విషయానికి వద్దాం. 1956 లో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండూ ఏకమైనప్పటినుండీ ఆర్థికంగా వెనకబడిన తెలంగాణావాసు కొన్ని ప్రత్యేక సదుపాయాలు కోరడం సంపన్న ప్రాంతీయులైన ఆంధ్రులకు కంటకప్రాయంగావుంది. ఆ అసంతృప్తి ముల్కీనిబంధనలు రాజ్యాంగబద్ధమైనవని సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పులో పైకివచ్చింది. 'మా ఆస్తిని మేము ద్వితీయ శ్రేణి పౌరులం' అన్నా డొక ఆంధ్రప్రాంత గ్రామీణుడు - అంటూ "The issue behind the separatist rebellion is primarily economic" అని వ్యాఖ్యానించింది 'టైమ్'.

ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం యిచ్చడమే జరిగితే ఆర్థిక వ్యత్యాసాలుగల యితర రాష్ట్రాల్లోకూడా యిట్లాంటి సమస్యలు ఉత్పన్నం కాగల ప్రమాదముంది, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్లలో వేర్పాటువాదాలు ప్రబలమవుతాయని ఇందిరాగాంధి భయపడ్తూంది. ఐతే తెలంగాణావారుకూడా ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళన చేస్తున్నారు గనుక విభజనే న్యాయమైన పరిష్కారం - అంటుంది 'టైమ్'.

మహారాష్ట్రం గురించి వ్రాస్తూ 'గాంధీ శిష్యుడు' 1953లో అమరణదీక్ష పూనడం వల్ల ఆంధ్రరాష్ట్రావతరణ జరిగిందిగనుక దాన్ని దృష్టిలో వుంచుకొని వేర్పాటు ఉద్యమ నాయకుడు సుబ్బారెడ్డి గమ్యం చేరుకోడానికి అవసరమైతే ఆత్మాహుతి చేసుకోగలనని ప్రకటించాడు- అన్నది.

-ఇదీ ప్రపంచ ప్రఖ్యాతి గల్గిన వారపత్రిక 'టైమ్'లో వచ్చిన ఆంధ్రోద్యమ విశేషాలు. ఐతే ఈరిపోర్టు ఆంధ్రప్రాంతానికి చెందినవారు వ్రాసిందిగా కనిపించడం లేదు. ఆంధ్ర విలేఖరే పంపిఉంటే, తప్పకుండా యిట్లగిన ఆసక్తికరమైన విశేషాలు ఇంకా దొరికేవున్నాయికదా? సుబ్బారెడ్డి 'ఆత్మాహుతి'ని పొట్టి శ్రీరాముల ఆత్మార్పణతో పోల్చడమేమిటి? [illegible], అది చేసిన త్యాగానికి ఎంతో తేడా వుందికదా? పైగా పొట్టి శ్రీరాములు పేరుకూడా ఆవిలేఖరికి తెలిసినట్టులేదు! సాధారణంగా ఏ విషయంలోనైనా [illegible] చెప్పడం పేరు ప్రఖ్యాతిగన్న 'టైమ్' ఆంధ్రోద్యమ విషయంలో పప్పులో కాలేసిందేమో ననుకోవాలి.

ఏమైనా, ఫిబ్రవరి 5 తర్వాత జరిగిన కథామామీష- ఆత్మాహుతి ప్రయత్నం, అక్కాజంతి వగైరా ప్రమాదాల పర్యవసానాలు- కూడా 'టైమ్' రాసివుంటే ఆసక్తిదాయకంగా వుండేదికదా?

★ ★ ★

ఫిబ్రవరి 10 తేదీ 'జమీన్ రైతు' మీద 'ఆంధ్రసేన' చేసిన దౌర్జన్యం గూర్చి బొంబాయి దినపత్రిక 'టైమ్స్ ఆఫ్ ఇండియా' మార్చి 8 తేదీ సంచికలో పెద్ద బ్యానర్ యిచ్చి ప్రముఖంగా ప్రచురించింది. ఆనాటి సంఘటనను క్లుప్తంగా వివరించి, ఆంధ్రోద్యమకారులు పత్రికాస్వేచ్ఛపట్ల అసహనం ప్రదర్శించడాన్ని సున్నితంగా, నిశితంగా విమర్శించింది. ఆంధ్రోద్యమంలో పత్రికా స్వేచ్ఛ ఒక బలిపశువు అవుతూందన్న బాధను వ్యక్తంచేసింది. జర్నలిస్టులను బెదిరించడం, పత్రికా స్వాతంత్ర్యంమీద కన్నెర్రజేయడం వగైరా పరిణామాలు ఆందోళనను కల్గిస్తున్నాయని వ్యాఖ్యానించింది.

నిజవార్తలను నిర్భయంగా రాస్తున్నందుకు, మృదువుసంస్కారపు తలివితేటలతోడి చేసినందుకు, ఆందోళనను గూర్చి తాము కోరిందంతా రాయనందుకు ఉద్యమకారుల్లో ఉగ్రవాదులైన కొందరు 'జమీన్ రైతు' మీద కోపోద్రిక్తులైనారని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' రాసింది. ఒక్క బొంబాయి ఎడిషనేకాదు, ఢిల్లీనుండి వెలువడే 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కూడా 'జమీన్ రైతు' మీద జరిగిన దాడిని ఖండించింది; ఆనాటి సంఘటనను పూసగ్రుచ్చినట్టు వివరించింది.

ఎక్కడో ఢిల్లీ, బొంబాయిల్లో వెలువడే దినపత్రికలు ఈ సంఘటనకు అంతటి ప్రాముఖ్యతనిచ్చాయి? జిల్లాలో ప్రముఖమైన ఒక వారపత్రికమీద దౌర్జన్యం జరిగితే, దాని ముక్కుమొహం తెలియని ఇతర రాష్ట్రాల దినపత్రికలెందుకంతగా వ్యాకులం చెందాయి?

ఒక పత్రికమీద - అది ఎక్కడిదైనా కానివ్వండి, ఎంతటిదైనా కానివ్వండి-దాడి జరిగితే, దౌర్జన్యానికి గురిచేయబడితే, ప్రజలు కల్పించుకోకపోతే అది ఆ ఒక్క పత్రికకే జరిగినట్టుకాదు పత్రికా ప్రపంచానికంతటికీ సంభవించినట్టు; పత్రికా స్వాతంత్ర్యానికి అనుసంధానమై వేసినట్టు! అందువల్లనే 'టైమ్స్ ఆఫ్ ఇండియా' అంతగా బాధపడింది.

కాని మన ఆంధ్రాంధ్ర దినపత్రికలకు ఈ సంఘటన అంతగా పట్టకపోవడం ఆశ్చర్యంగానేవుంది. ఒక్క 'జమీన్ రైతు' సంఘటనేకాదు; ఈ ఉద్యమంలో ఏపత్రిక బెదిరింపులకు, హెచ్చరికలకు హెద్దరికలకు, నాయకమ్మన్యుల కక్షలకు గురికాలేదు చెప్పండి? కడపలో ఒక అర్నటిస్టు యిటీవలే నిర్బంధించారు. దాదాపు అన్ని దినపత్రికలూ ఎప్పుడో ఒకప్పుడు, ఎక్కడో ఒకచోట ఆగ్రహానికి గురైనాయి. స్వేచ్ఛగా ఆలోచించడానికి వ్యాఖ్యానించడానికి అవకాశంలేని పరిస్థితులు కల్పించ

—కొరవ 5 వ పేజీలో

శ్రద్ధాంజలి

19-3-73 తేదీ సోమవారం ఉదయము 5 గంటలకు మాతండ్రి

యాదాల వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు

స్వర్గస్థులైనారు (సుమారు 50 సం॥) వారు తమ జీవితకాలంలోనే అనేక దైవిక సత్కార్యములు, దానధర్మములు ధారాళముగాచేసి

ధారాళ వెంకటసుబ్బయ్యశ్రేష్ఠి

అని కీర్తినార్జించినారు. వారి పవిత్రాత్మకు భగవానుడు శాంతిని కలిగించవలసినదిగా వారి సంతానమైన మేము భగవంతుని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

యాదాల నందకిషోర్ కుమార్,

యాదాల సులోచన, యాదాల వైదేహి,

యాదాల రమాదేవి, యాదాల సుప్రజ.

శ్రీ రాజరాజేశ్వరి ముత్యాలమ్మ జాతర

నెల్లూరుజిల్లా, నెల్లూరు తా॥, తూర్పు కనుపూరుగ్రామమందు వెలసియుండు

శ్రీ రాజరాజేశ్వరి ముత్యాలమ్మ అను దేవతకు

27-3-73 తేది మంగళవారంనుండి 29-3-73 బేస్తవారంవరకు మహావైభవముగా జాతర జరుగును కాన, భక్తులెల్లరు విచ్చేయుప్రార్థన.

— ఇట్లు ధర్మకర్త —

ఇట్లాయి వెంకటేశ్వర్లుశెట్టి.

Edited, Printed and Published by M. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A. P.)